RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 276 | మంగళవారం 06 - 05 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

### మిస్ వరల్డ్ పోటీలతో పెరగనున్న

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్

- మిస్ వరల్డ్ పోటీలు నెల రోజులు సాగనున్నాయి
- 10 నుంచి ప్రారంభం కానున్న మిస్ వరల్డ్-2025 పోటీలు
- విమానాశ్రయం, అతిథులు బస చేసే హోటల్ కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు



హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను కోరారు. హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న పోటీలు నెల రోజులు సాగనున్నాయన్నారు. ప్రభుత్వం స్పాన్సర్ చేస్తున్న ఈ ప్రతిష్టాత్మక పోటీల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరుగుతుందనే ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.కాగా, హైదరాబాద్ లో ఈనెల 10 నుంచి ప్రారంభం కానున్న మిస్ వరల్డ్-2025 ఏర్పాట్లపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికా రులతో నేడు ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిం చారు.ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విమానాశ్రయం, అతిథులు బస చేసే హోటల్, కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన - మిగతా 2 లో

### ఆర్టీసీ కార్మికుల సమ్మెపై

## సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు




- ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- వారికి సూటిగా పలు ప్రశ్నలు సంధించారు
- మీ సమరం తెలంగాణ ప్రజలపైనా.. ఎందుకు
- మీ సమరం గతంలో లేని విధంగా మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?

ఆర్టీసీ కార్మికులు చేపట్టనున్న సమ్మె నిర్ణయంపై వెనక్కి తగ్గేది లేదంటూ ప్రభుత్వానికి వారు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టనున్న సమ్మెపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో జీ అవార్డులు 2025 ఫంక్షన్‌లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా.. ఎందుకు మీ సమరం గతంలో లేని విధంగా మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా? అంటూ ఆర్టీసీ కార్మికులను ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రతీ నెలా రూ. 7 వేల కోట్లు ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలుగా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. గత పాలకులు రూ. 8,500 కోట్లు - మిగతా 2 లో

### తెలంగాణలోని

## పలు ప్రాంతాల్లో భూకంపం



- స్వల్పంగా కంపించిన భూమి
- అనూహ్య పరిణామంతో హడలెత్తిన ప్రజలు ప్రాణభయంతో
- ఇళ్ల నుంచి బయటకు పరుగులు
- సురక్షిత ప్రాంతాల్లో ఉండటం బెటర్ అని ఆదేశాలు జారీ
- మరోసారి భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరికలు జారీ

తెలంగాణలోని పలు ప్రాంతాల ప్రజలు హడలెత్తారు. సోమవారం సాయంత్రం ఒక్కసారిగా పలుచోట్ల భూమి కంపించింది కరీంనగర్‌లోని సుల్తానాబాద్, వేములవాడ, సిరిసిల్లతో పాటు నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, కడెం, మంచిర్యాల జిల్లాలోని జన్నారంలో స్వల్పంగా కంపించింది. అనూహ్య పరిణామంతో హడలెత్తిన ప్రజలు ప్రాణభయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపంపై స్పందించిన అధికారులు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. సురక్షిత ప్రాంతాల్లో ఉండటం బెటర్ అని ఆదేశాలు జారీ చేశారు.కాగా, ఇటీవలే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో భూమి కంపించిన విషయం - మిగతా 2 లో

## ఒరాకిల్‌తో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం



- అడ్వాన్స్‌డ్ కోర్సుల్లో శిక్షణ కోసం
- ఒరాకిల్‌తో ప్రభుత్వం ఒప్పందం
- ఒరాకిల్ మై లెర్న్ ప్లాట్‌ఫామ్ ద్వారా మూడేళ్లలో 4 లక్షలమందికి శిక్షణ
- 2027వరకు ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు,
- ఎన్ ఏసీ శిక్షణా కేంద్రాల్లో 20 అధునాతన ట్రైనింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి చెందుతున్న ఐటీ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్‌లో యువతకు శిక్షణ ఇచ్చి, వర్క్ ఫోర్స్‌ను సిద్ధం చేయడానికి ప్రఖ్యాత సంస్థ ఒరాకిల్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఒరాకిల్, ఏపీఎస్ఎస్డీసీ ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. ఎంపిక చేసిన యువతకు ఒరాకిల్ యూనివర్సిటీ లెర్నింగ్ సబ్ స్క్రిప్షన్ కంటెంట్ ఉచితంగా లభిస్తుంది. మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల యువతలో ఒరాకిల్ క్లౌడ్ నైపుణ్యాల కోసం చేయూత అందించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం.తొలిఏడాది లక్షమందికి, రెండు, మూడు సంవత్సరాల్లో లక్షన్నర మందికి చొప్పున మొత్తం 4 లక్షల మందికి ఒరాకిల్ మై - మిగతా 2 లో

### ప్రధాని మోడీతో

## రాహుల్ గాంధీ భేటీ



2లో

సీబీఐ డైరెక్టర్ ఎంపికపై చర్చ

కేంద్ర దర్యాప్తు సంస్థ నూతన డైరెక్టర్‌ను ఎంపిక చేసే పనిలో కేంద్ర ప్రభుత్వం నిమగ్నం

## వైమానిక దాడులు జరగనున్నాయా ?



2లో

- అన్ని రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ కీలక సూచన
- పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు
- ఇరు దేశాలు యుద్ధానికి ఢీ అంటే ఢీ

### అకాల వర్షాలపై

## ముఖ్యమంత్రి సమీక్ష



- నేడే రైతులకు నష్టపరిహారం
- రెండురోజుల్లో పరిహారం చెల్లించాలని ఆదేశం
- కొంతమంది రాజకీయం చేస్తున్నారంటూ ఆగ్రహం
- రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం
- సమీక్ష వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారధి
- రాష్ట్రంలో వర్షబీభత్సం పది మంది మృతి

అకాల వర్షాలతో కొన్ని జిల్లాలో రైతులకు జరిగిన నష్టానికి పరిహారం రేపు సాయంత్రానికి అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అధిక వర్షాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్? నిర్వహించారు. కలెక్టర్లతో మాట్లాడి నష్టం అంచనా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని జిల్లాల్లో మాత్రమే ప్రాణనష్టం, పశునష్టం జరిగినట్లు కలెక్టర్లు వివరించారు. రేపటి కల్లా పరిహారం అందించాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బంది లేకుండా రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామన్నారు. రావాల్సిన పంట కంటే అదనంగా - మిగతా 2 లో

### తమిళనాడు మత్స్యకారుల ఘటనలపై

## పవన్ ఆందోళన

- ఈ సమస్యపై భారత్, శ్రీలంక ప్రభుత్వాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి
- సమస్య పరిష్కారానికి భారత్, శ్రీలంక ప్రభుత్వాలు చర్చలు జరపాలని సూచన
- మోదీ, చంద్రబాబుతో కలిసి అమరావతిని అభివృద్ధి చేస్తామని వెల్లడి



బంగాళాఖాతంలో ఇటీవల తమిళనాడుకు చెందిన 24 మంది మత్స్యకారులు శ్రీలంక అధికారుల వల్ల ఇబ్బందులకు గురైన ఘటనలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నాగపట్నం జిల్లా మత్స్యకారులు గాయపడటం బాధాకరమని పేర్కొన్నారు. భారత్, శ్రీలంక మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, తరచూ పునరావృతమవుతున్న ఈ తరహా ఘటనలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ విషయంలో తక్షణం జోక్యం చేసుకోవాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. ఇరు దేశాల ప్రభుత్వాలు నిర్మాణాత్మక చర్చలు జరిపి, మత్స్యకారుల భద్రతకు, గౌరవానికి భంగం కలగకుండా చూడాలని పవన్ విజ్ఞప్తి - మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

# తమిళనాడు మత్స్యకారుల ఘటనలపై పవన్ ఆందోళన

మొదటిపేజీ తరువాయి



చేశారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రకాశ్ రాజ్ విమర్శించడం, ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలకు ఏపీ బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి కౌంటర్ ఇవ్వడం తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతే ఏకైక, శాశ్వత రాజధానిగా నిలుస్తుందని పవన్ స్పష్టం చేశారు. ఇది కేవలం కాంక్రీట్ నిర్మాణాల సముదాయం కాదని, ప్రజాస్వామ్యానికి, జవాబుదారీతనానికి, న్యాయానికి ప్రతీకగా ఉంటుందని ఆయన అన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలను కొనియాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వారు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు సహకారంతో అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. యువత ఉద్యోగాల కోసం ఇతర నగరాలకు వలస వెళ్లే అవసరం లేకుండా అమరావతే ఉపాధి అవకాశాల కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.గత ఐదేళ్లలో రాజధాని రైతులు తీవ్రంగా నష్టపోయారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. 29 వేలకు పైగా రైతులు 34 వేల ఎకరాలకు పైగా భూములను త్యాగం చేస్తే, గత ప్రభుత్వం వారి త్యాగాలను అవమానించిందని మండిపడ్డారు. రైతులు రోడ్లపైకి వచ్చి ముళ్ల కంచెల మధ్య ఆందోళనలు చేయాల్సి వచ్చిందని, లాఠీ దెబ్బలు తిని, కేసులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఎంతోమంది రైతులు ఈ క్రమంలో ప్రాణాలు కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. ఆనాడు రైతులు పడ్డ కష్టాలను ప్రధాని దృష్టికి తీసుకెళతామని, అమరావతే రాజధానిగా ఉంటుందని తాను హామీ ఇచ్చానని, నేడు ఆ మాట నిలబెట్టుకుంటున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు.

# నేడే రైతులకు నష్టపరిహారం



వస్తే అవసరమైతే కేంద్రంతో మాట్లాడి కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అకాల వర్షాలు, పిడుగులకు సంబంధించి ప్రజలకు వెంటనే సమాచారం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. పిడుగుపాటుకు చనిపోయిన 8 మంది బాధితుల కుటుంబాలకు పరిహారం కూడా తక్షణమే అందించాలని ఆదేశించారు. విపత్తుల సమయాల్లో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. అకాల వర్షాలపైనా కొంతమంది రాజకీయం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వైమానిక దాడులు జరగనున్నాయా?



పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇరు దేశాలు యుద్ధానికి ఢీ అంటే ఢీ అంటున్నాయి. ఇటు భారత ప్రధాని నరేంద్ర మోడీ, రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ త్రివిధ దళాల అధిపతులు వరుస కీలక సమావేశాలు నిర్వహిస్తుండగా... ఏ క్షణమైనా యుద్ధం ముంచుకు రావొచ్చుననే సంకేతాలు బలంగా వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాలకు కీలక సూచనలు చేసింది. వైమానిక దాడులు జరగనున్నాయనే రహస్య సమాచారం మేరకు వైమానిక దాడులపై అవగాహన కోసం మాక్ డ్రిల్స్ నిర్వహించాలని తెలియజేసింది.ప్రపంచంలోనే అతిపెద్ద పురాతనమైన మంచం.. 50 మంది పడుకోవచ్చు.. ఎక్కడుందంటే!? ఈనెల 7న సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించాలని అన్ని రాష్ట్రాల సీఎస్ లకు, ఆయా రాష్ట్రాల విమానాశ్రయాలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. ఇరు దేశాలు యుద్ధం కోసం సన్నద్ధం అవుతుండగా.. తాజాగా కేంద్రం జారీ చేసిన ఈ ఉత్తర్వులు కీలక పరిణామాలను సూచిస్తున్నాయి. కాగా నేడు పాక్ మరోసారి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం చేపట్టిన నేపథ్యంలో.. ఏ క్షణంలో అయినా యుద్ధం జరగవచ్చునని తెలుస్తోంది.

# ప్రధాని మోడీతో రాహుల్ గాంధీ భేటీ




ప్రధాని నరేంద్ర మోడీతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. సీబీఐ డైరెక్టర్ ఎంపికపై చర్చించారు. వీరితో పాటు సీజేఐ సంజీవ్ ఖన్నా కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో వీరు భేటీ అయ్యారు. కాగా, కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) నూతన డైరెక్టర్‌ను ఎంపిక చేసే పనిలో కేంద్ర ప్రభుత్వం నిమగ్నమైంది. ఇటీవలే నూతన డైరెక్టర్ కోసం ప్రధాని నరేంద్ర మోడీ నివాసాంలో అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. కొత్త డైరెక్టర్ కోసం ఇప్పటికే చాలా మంది పేర్లను పరిశీలించి, అందులో కొందరితో తుది జాబితాను రూపొందించినట్లు సమాచారం. అయితే వీరిలో ఒకరిని సీబీఐ అత్యున్నత పదవికి ఎంపిక చేయనున్నారు. ఎవరనే దానిపై వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.

# తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భూకంపం



తెలిసిందే. ఆ సమయంలోనే మరోసారి భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరికలు జారీ చేశారు. తమ పరిశోధనల ఆధారంగా తెలంగాణలో రామగుండంతో పాటు పలు సమీప ప్రాంతాల్లో భారీ భూకంపం సంభవించే ప్రమాదం ఉందని, ఆ ప్రకంపనలు హైదరాబాద్, వరంగల్, అమరావతి వరకు చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. భూకంపాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు.

# మిస్ వరల్డ్ పోటీలతో పెరగనున్న హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్

భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను స్పష్టం చేశారు. తెలంగాణలో చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, నగరంలో పెండింగ్ లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఒరాకిల్‌తో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం



మొదటిపేజీ తరువాయి

లెర్న్ డిజిటల్ ప్లాట్ ఫాం ద్వారా శిక్షణ ఇస్తారు. ఒరాకిల్ క్లౌడ్ ఎసెన్షియల్స్, ఓసీఐ ఫౌండేషన్స్, ఎఐ ఫౌండేషన్స్, డేటా సైన్స్, క్లౌడ్ సెక్యూరిటీ క్యూరేటెడ్ లెర్నింగ్ పాత్స్‌పై శిక్షణా కార్యక్రమాలు ఉంటాయి. అప్?డేటెడ్ వర్షన్స్?లో గుర్తింపు పొందిన సర్టిఫికేషన్ల కోసం లెర్నింగ్ కంటెంట్?ను ఎప్పటికప్పుడు అప్?డేట్ చేసి అభ్యర్థులకు అందిస్తారు.అదనపు మద్దతు, నెట్ వర్కింగ్ కోసం ఒరాకిల్ యూనివర్సిటీ కమ్యూనిటీలో అభ్యర్థులకు యాక్సెస్ కూడా లభిస్తుంది. ఒరాకిల్ ఇన్ హౌస్ బృందం అభివృద్ధి చేసిన ఈ కోర్సులను నేర్చుకోవడానికి అభ్యర్థులు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఒరాకిల్ అందించే ఎస్?డీఐ సేవలను అభ్యర్థులు నమోదు చేసుకోవడానికి స్కిల్ డెవలప్?మెంట్ కార్పొరేషన్ ప్రత్యేకంగా వెబ్‌సైట్ రూపొందిస్తుంది. ఒరాకిల్ నిర్దేశించిన అర్హత ప్రమాణాలకు లోబడి అభ్యర్థులను ఎంపికచేస్తారు.

ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా నైపుణ్య శిక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీ ప్రభుత్వం, ష్నైడర్ ఎలక్ట్రిక్ మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ , ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందుపుచ్చుకునేందుకు ప్రతిభావంతులైన బృందాలను తయారు చేయడమే ఈ ఒప్పందం లక్ష్యం.ఒప్పందం ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మార్చి, 2027వరకు ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, ఎన్ ఏసీ శిక్షణా కేంద్రాల్లో 20 అధునాతన ట్రైనింగ్ ల్యాబ్‌లను ఏర్పాటుచేయనున్నారు. ఈ ల్యాబ్?లు అత్యాధునిక విద్యుత్, సౌరశక్తి వ్యవస్థలు, పారిశ్రామిక ఆటోమేషన్ పరికరాలను కలిగి ఉంటాయి. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో 9,000 మంది యువతకు శిక్షణ ఇస్తారు. శిక్షణా పరికరాలు, వినియోగ వస్తువులు, డిజిటల్ సామగ్రి కోసం ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ సుమారు 5 కోట్లు ఖర్చుచేయనుంది. శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్లేస్‌మెంట్ మద్దతు కూడా ఫౌండేషన్ అందిస్తుంది.మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి మేరకు 15 కోట్ల రూపాయల అంచనాతో మంగళగిరిలో ష్నైడర్ ఎలక్ట్రిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కంపెనీ అంగీకారం తెలిపింది. అనంతపురంలో ష్నైడర్ ఎలక్ట్రిక్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో ష్నైడర్ ఎలక్ట్రిక్ మోడ్రన్ పవర్ ఆప్టిమైజేషన్ పైలెట్ ప్రాజెక్టు నిర్వహించనున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మౌలిక సదుపాయాలను కల్పించి విద్యార్థులను శిక్షణ కార్యక్రమాలపై చైతన్యవంతం చేయనుంది. శిక్షణ కార్యక్రమాల కోసం 4 న్యాక్ సెంటర్లు అమరావతి, కుప్పం, డిజిటల్ కమ్యూనిటీ భవన్ లంక, చిత్తూరు , 9 ప్రభుత్వ ఐటీఐలు అరకు, రాజమండ్రి (బాలికలు), నర్సీపట్నం, నూజివీడు, ఒంగోలు (బాలుర), ఎ.ఎస్. పేట, కార్వేటినగరం (బాలికలు), కడప (మైనారిటీలు), శ్రీశైలం), 7 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు శ్రీకాకుళం, గుంటూరు, అనంతపురం, చంద్రగిరి, నంద్యాల, గన్నవరం, ఒంగోలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ యువతలో నైపుణ్య అంతరాన్ని తగ్గించి గ్రీన్, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు ఈ ఒప్పందం దోహదపడనుంది.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెపై సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు పెట్టి వెళ్లారని ఈ సందర్భంగా వారికి ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని రాజకీయ పార్టీలు తమపై ఆరోపణలు చేస్తున్నాయన్నారు. అవన్నీ గత ప్రభుత్వంలోని వాళ్లు చెల్లించకుండా పెండింగ్ పెట్టి వెళ్లిన బకాయిలేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.కేవలం పదహారు నెలల్లో తమ ప్రభుత్వం రైతుల ఖాతాలకు రూ. 30 వేల కోట్ల నగదును బదిలీ చేసిందన్నారు. ఉచిత విద్యుత్ అని చెప్పి విద్యుత్ శాఖకు బకాయిలు పెట్టి వెళ్లారంటూ గత ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు కొనుగోలు చేసి సింగరేణికి సైతం బకాయిలు పెట్టి వెళ్లిన ఘనత గత ప్రభుత్వానిదని ఆయన విమర్శించారు. ప్రాజెక్టులు నిర్మించామని చెప్పి కాంట్రాక్టర్లకు సైతం బకాయిలు పెట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 11 శాతం వడ్డీకి అప్పులు తెచ్చారని.. ఇంతకంటే దుర్మార్గం ఉంటుందా? అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదని.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వమన్నారు. మనం పాలకులం కాదని%ౌ% సేవకులమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహకరించాల్సిన ఉద్యోగ సంఘాల నాయకులు.. సమరమని అంటున్నారని మండిపడ్డారు. ఎవరిపై సమరం%ౌ% ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాల నాయకులపై లేదా? అంటూ కార్మిక జేఏసీ నేతలను ఆయన నిలదీశారు. ఉద్యోగ సంఘాల నాయకులకు తాను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నానని.. ఏదైనా సమస్య ఉంటే చర్చించు కుందామన్నారు. మనం సమరం చేయడానికి ఇక్కడ లేమని.. ప్రజలకు సేవ చేయడానికే ఇక్కడ ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజలపై యుద్ధం చేసి.. బాగుపడినవారు ఎవరూ లేరని గుర్తు చేశారు. ప్రభుత్వాన్ని అస్థిర పరిచాలనే రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దంటూ కార్మికల నేతలకు ఆయన హితవు పలికారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుందన్నారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన మీరు.. బాధ్యత మరిచి వ్యవహరిస్తే తెలంగాణ సమాజం సహించదని హెచ్చరించారు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు.. కానీ ఎక్కడా అప్పు పుట్టడం లేదన్నారు. స్వీయ నియంత్రణనే దీనికున్న ఏకైక పరిష్కారమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.ఉద్యోగ సంఘాల నాయకుల్లారా.. రాష్ట్ర ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబ పరువును బజారున పడేయొద్దంటూ కార్మిక సంఘాల నేతలకు ఆయన హితవు పలికారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను కోసినా%ౌ% వచ్చిన ఆదాయానికి మించి నేను ఏం చేయలేనని స్పష్టం చేశారు. ఆర్థిక విధ్వంసం చేసిన వ్యక్తి%ౌ% ఇపుడు ఫామ్ హౌస్‌లో హాయిగా పాడుకున్నారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పరోక్షంగా విమర్శించారు. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా ఇప్పుడు కావాల్సింది సమరం కాదు%ౌ% సమయస్ఫూర్తి, సంయమనమని పేర్కొన్నారు. మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా%ౌ% తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దని సూచించారు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళదామని ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు.తెలంగాణలో పోలీసులు నూటికి నూరు శాతం శాంతి భద్రతలు కాపాడుతున్నారని పేర్కొన్నారు.



తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలబడి ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతోందన్నారు. దేశ సరిహద్దుల్లోని సైనికుల్లా రాష్ట్రంలో శాంతి భద్రతలను పోలీసులు పరిరక్షిస్తున్నారని చెప్పారు. పోలీస్ ఉద్యోగం కత్తి మీద సాము లాంటిదని ఆయన అభివర్ణించారు. విధి నిర్వహణలో పోలీసులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారు కాబట్టే మనం ప్రశాంతంగా ఉండ గలుగుతున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు భరోసా అందిస్తున్నామని స్పష్టం చేశారు.విధి నిర్వహణలో మరణించిన ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్లు.. అడిషనల్ ఎస్పీ,ఎస్పీ కుటుంబాలకు రూ.కోటిన్నర నగదు అందిస్తున్నామని గుర్తు చేశారు. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలను ఆదుకునేందుకు ఈ ప్రజా ప్రభుత్వంలో అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. పోలీస్ పిల్లల భవిష్యత్ కోసం 50 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించుకున్నామని తెలిపారు. వారికి మంచి భవిష్యత్ అందించే బాధ్యత మాదని ఆయన స్పష్టం చేశారు.డ్రగ్స్ నియంత్రణకు యాంటీ నార్కోటిక్స్ విభాగాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. మారుతున్న కాలంతో పాటు నేరగాళ్లు కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారని గుర్తు చేశారు. సైబర్ క్రైమ్ నియంత్రణకు ఆ విభాగాన్ని మరింత బలోపేతం చేశామన్నారు. నేరం జరిగినప్పుడే కాదు..నేరం జరగకుండా నియంత్రించాల్సిన బాధ్యత సైతం పోలీసులపై ఉందని చెప్పారు.

# మోదీకి పుతిన్ కాల్ .. ఉగ్రవాదంపై పోరుకు మద్దతు



ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు సంపూర్ణ మద్దతిస్తునట్టు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ప్రధాని మోదీకి పుతిన్ ఫోన్ చేశారు. పహల్గామ్ దాడికి తీవ్రంగా ఖండిస్తునట్టు పుతిన్ తెలిపారు. పహల్గామ్ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. ఉగ్రదాడి బాధితులకు న్యాయం చేయాలన్నారు.ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశానికి మద్దతు ఇవ్వడానికి రష్యా తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేసి పహల్గామ్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఫోన్ చేసి భారతదేశంలోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారన్నారు. అమాయక ప్రజల మరణాలకు ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశానికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పహల్గామ్ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. ఉగ్రదాడి బాధితులకు న్యాయం చేయాలన్నారు.ఈ దారుణమైన దాడికి పాల్పడిన నిందితులను, వారికి సహకరించిన వారిని న్యాయం ముందు నిలబెట్టాలని పుతిన్ స్పష్టం చేశారు. భారతదేశం-రష్యా మధ్య ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేయడానికి తమ నిబద్ధతను ఇద్దరు నాయకులు పునరుద్ఘాటించారు. 80వ విజయ దినోత్సవం సందర్భంగా అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధానమంత్రి తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంవత్సరం చివర్లో భారతదేశంలో జరగనున్న వార్షిక శిఖరాగ్ర సమావేశానికి పుతిన్‌ను ఆహ్వానించారు.

# రహదారులు మెరుగుపరిచి ప్రమాదాల నివారణకు అండర్ ఫాస్‌లు

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేనా న్యూస్, మే 5 :** రహదారులను మెరుగుపరిచి ప్రమాదాల నివారణకు అండర్ పాసులు నిర్మించాలని, కేంద్ర రోడ్లు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కి , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.సోమవారం రాష్ట్ర పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రిని ,ఎంపీ కలిసి ముఖ్యమైన అంశాలను చర్చించి దృష్టికి తీసుకువచ్చారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని ప్రధానమైన పలు సమస్యలను ప్రస్తావించి వివరించారు. యాదగిరిగుట్ట కారిడార్ అభివృద్ధిపై చర్చ సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట ఆలయ పరిసర కారిడార్ ప్రాంతంలోని, రహదారులు , మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను కేంద్రమంత్రికి వివరించారు. ప్రాచీన ప్రాశస్తి స్వయంభు దేవాలయాలు, వారసత్వ గ్రామాల మధ్య సరైన రహదారి రాకపోకల సంబంధాలు లేకపోవడం వల్ల, భక్తులు ,పర్యాటకులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట, కొలనుపాక కీసరగుట్ట, పెంబర్తి ప్రాంతాల మధ్య రాకపోకలకు రహదారుల సంబంధాల లోపం గురించి వివరించారు.రెండు ప్రధాన రహదారుల అభివృద్ధి కి సంబంధించిన, ప్రతిపాదన లు కేంద్రమంత్రికి వివరించారు.

1 ఔటర్ రింగ్ రోడ్ నుంచి పెంబర్తి వరకు రహదారి అభివృద్ధి అభివృద్ధికి మార్గం, యాదగిరిగుట్ట ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుందని వివరించారు. వరంగల్ , కరీంనగర్ రహదారిపై ట్రాఫిక్ ను తగ్గించేందుకు, ప్రత్యామ్నయ మార్గంగా ఉపయోగపడుతుందని సూచించారు.

2 ఆలేరు నుంచి బచ్చన్నపేట వరకు లింక్ రోడ్డు నిర్మాణం, ఎన్ హెచ్ 163 , ఎన్ హెచ్ 356 బి అనుసంధానం చేసినట్లయితే, కొమరవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం సమీపం లో ఈ ఉన్నందున భక్తులకు రాకపోకలకు సౌలభ్యత కలిగిస్తుందని తెలిపారు.

### బ్లాక్ స్పాట్ సమస్య పరిష్కార పనులపై సూచనలు

1 ఎన్ టి పి సి ఎక్స్ రోడ్ వెహికల్ అండర్ పాస్ అన్నోజిగూడ జంక్షన్, 2 ఘట్కేసర్ ,3 గట్టు మైసమ్మ, 4 అంకుషాపూర్, 5 కొండమడుగు, 6 ఎయిమ్స్ బీబీనగర్ వెహికల్ అండర్ పాస్ అండ్ లైవ్ వెహి క్యూలర్ అండర్ పాస్ ,7 సింగనగూడెం అండర్ పాస్ పనులు రహదారి భద్రత, ట్రాఫిక్ సమస్యలు , ప్రాణ నష్టం వివరములను కీలకమైనవని అని ఎంపీ చామల పేర్కొన్నారు.ఎలివేటెడ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అవసరం రంగారెడ్డి జిల్లా పరిధిలోని పెద్ద అంబర్పేట్ లక్ష్మారెడ్డి పాలెం ప్రాంతాలలో రెండు ఎలివేటెడ్ ఫుడ్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణానికి సంబంధించిన ఆవశ్యకతను ఎంపీచమల కిరణ్ కుమార్ రెడ్డి మంత్రిని కోరారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో వందకు పైగా కాలనీలో ఏర్పడడంతో ప్రజలు తీవ్రమైన రవాణా సమస్య ఎదుర్కొంటున్నారని, వయోజనలు విద్యార్థులకు రోజూ ఒకటి రెండు కిలోమీటర్లు నడవాల్సి అవసరం ఏర్పడిందని, ప్రజల సౌకర్యం , భద్రత దృశ్య పెద్ద అంబర్పేట్ లక్ష్మారెడ్డి పాలెం లో రెండు ఎలివేటర్ ఫుడ్ ఓవర్ బ్రిడ్జిలను వెంటనే మంజూరు చేయాలని కోరారు.ప్రతిపాదులపై కేంద్ర మంత్రి నితిన్ గడికారి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన కేంద్ర రోడ్లు మరియు రవాణా మంత్రిత్వ శాఖ మంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కరీ గారిని హైదరాబాద్ లో భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు ఆయనను కలిసారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను ఎంపి చామల కిరణ్ వారికి ఈ వివరించారు, వారి ఆయన ప్రస్తావించిన అంశాలు యాదగిరిగుట్ట కారిడార్ అభివృద్ధిపై చర్చ భువనగిరి పార్లమెంటు పరిధిలోని యాదగిరిగుట్ట ఆలయ పరిసర కారిడార్ ప్రాంతంలోని రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను కేంద్ర మంత్రికి వివరించారు. ప్రాచీన దేవాలయాలు మరియు వారసత్వ గ్రామాల మధ్య సరైన రహదారి కనెక్టివిటీ లేకపోవడం వల్ల భక్తులు మరియు పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట, కొలనుపాక, కీసరగుట్ట, పెంబర్తి ప్రాంతాల మధ్య కనెక్టివిటీ లోపం గురించి వివరించారు.రహదారి అభివృద్ధి ప్రతిపాదనలు భువనగిరి పార్లమెంట్ పరిధిలోనీ రెండు ప్రధాన రహదారి అభివృద్ధి ప్రతిపాదనల గురించి కేంద్ర మంత్రికి ఎంపి కిరణ్ వివరించారు: 1) ఔటర్ రింగ్ రోడ్ నుండి పెంబర్తి వరకు రహదారి అభివృద్ధి (ఎగ్జిట్ 8 - కీసార జంక్షన్ ? యాదగిరిగుట్ట ? కోలనపాక ? పెంబర్తి) ఈ మార్గం యాదగిరిగుట్ట ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుందని, వరంగల్ మరియు కరీంనగర్ హైవేలపై ట్రాఫిక్‌ను తగ్గించేందుకు ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడుతుందని వివరించారు. 2) ఆలేరు నుండి బచ్చన్నపేట వరకు లింక్ రోడ్ నిర్మాణం (%చీ౧%-163 మరియు %చీ౧-365దీ% అనుసంధానం) ఇది కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి దగ్గరలో ఉంది, భక్తులకు రాకపోకలలో సౌలభ్యత కలిగిస్తుందని తెలిపారు.బ్లాక్ స్పాట్ పరిష్కార పనులపై సూచనలు హైదరాబాద్ %-% యాదగిరిగుట్ట రహదారి విభాగంలో ఇప్పటికే ఆమోదించబడిన క్రింది కీలకమైన బ్లాక్ స్పాట్ పరిష్కార పనులకు తక్షణ అనుమతి మరియు వేగవంతమైన ప్రక్రియ కోసం లేఖను కేంద్ర మంత్రికి అందజేశారు:

1. ఎన్టీపీసీ ఎక్స్ రోడ్ వెహిక్యులర్ అండర్ పాస్ (అన్నోజిగూడ జంక్షన్)
2. ఘట్‌కేసర్
3. ఘట్టుమైసమ్మ
4. అంకుషాపూర్
5. కొండమడుగు
6. ఎయిమ్స్ బిబినగర్ వెహిక్యులర్ అండర్ పాస్ %౧% లైట్ వెహిక్యులర్ అండర్ పాస్
7. సింగనగూడెం అండర్ పాస్

ఈ పనులు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సమస్యలు మరియు ప్రాణ నష్టం నివారణకు కీలకమైనవని ఎంపీ కిరణ్ పేర్కొన్నారు.

ఎలివేటెడ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జల నిర్మాణం అవసరం రంగారెడ్డి జిల్లా పరిధిలోని పెద్ద అంబర్‌పేట్ మరియు లక్ష్మారెడ్డిపాలెం ప్రాంతాల్లో రెండు ఎలివేటెడ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జల నిర్మాణానికి సంబంధించి ఎంపీ చామల కిరణ్ కేంద్ర మంత్రిని కోరారు. పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీలో 100కి పైగా కాలనీలు ఏర్పడటంతో, ప్రజలు తీవ్రమైన రవాణా సమస్యలను ఎదుర్కొంటున్నారు. వయోజనులు, విద్యార్థులు రోజూ 1%-%2 కిలోమీటర్లు నడవాల్సిన అవసరం ఏర్పడింది. ప్రజల సౌకర్యం మరియు భద్రత దృష్ట్యా పెద్ద అంబర్ పేట, లక్ష్మారెడ్డిపాలెం లలో రెండు ఎలివేటెడ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జలను వెంటనే మంజూరు ఇవ్వాలని కోరారు.ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# తప్పుడు మైనింగ్ అనుమతులు పై చర్యలు తీసుకోవాలి



**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన :** తేదీ:05/5/25న ఆదివాసి సంక్షేమ పరిషత్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ గారిని కలిసి మెమొరండా ఇవ్వడమైనది. అనంతరం దనసరి రాజేష్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఆదివాసి సంక్షేమ పరిషత్ గారు మాట్లాడుతూ. పూర్తి ఏజెన్సీ మండలం అయినటువంటి బయ్యారం మండల పరిధిలోని ధర్మాపురం రెవేన్యూ గ్రామం నామలాపాడు గ్రామపంచాయతీ పరిధిలో గిరిజన రైతులు మట్టితోలకాలకు అనుమతులు కావాలని గనులు మరియు భూగర్భ శాఖకు దరఖాస్తు చేసుకున్నారని వారు 6000 మెట్రిక్ టన్నుల మట్టి తోలకాలకు పెసా గ్రామసభ తీర్మానం చేసి పంపమని చెప్తున్నా మైనింగ్ %ూఱ% చెప్తున్నారు తప్ప ఆ మట్టిని రైతు పొలాల్లోకా లేక వ్యాపారవేతలకా అని చెప్పకపోవడం వారిచ్చే సర్కులర్ లో ఎంత లోతు మట్టి తవ్వకాలు జరుగుతాయి అని ఏం తెలుపకుండా పేసా కమిటీ ద్వారా తీర్మానం చేసి పంపండి అని చెప్పడం దురదృష్టకరం. ఇక్కడ మైనింగ్ అధికారులు మట్టి తోలకాల అనుమతులపై పూర్తి సమాచారం ఇవ్వకుండా ఒక సర్కులర్ పంపి ఆ తీర్మానం ఇవ్వండి అంటున్నారే తప్ప ఇప్పటివరకు మట్టి తోలకాలు చేసినటువంటి వారు మట్టి తోలకాల ద్వారా ఆ ఆదాయం ద్వారా ఆ గ్రామ పంచాయతీకి ఎన్ని నిధులు చెల్లించాలి అనే విషయాన్ని గోప్యంగా ఉంచుతూ గిరిజనుల పేరుతో ఈ మట్టి దందలో గిరిజనేతరులను ప్రోత్సహించడం సిగ్గుచేటు ఎన్నో సంవత్సరాల నుండి జరుగుతున్న అక్రమ మట్టి దంద పైన ఏజెన్సీ ప్రాంతంలోని 1/70 చట్టాన్ని ఉల్లంఘించి గిరిజనేతరలకు అనుమతులు ఇస్తున్న గనులు మరియు భూగర్భ శాఖ అధికారులను తప్పుడు గ్రామ సభ తీర్మానాలు ఇస్తున్న గ్రామపంచాయతీ సెక్రటరీలను విధుల నుండి తొలగించాలని ఈ అక్రమ వ్యాపారం పైన గత రెండు సంవత్సరాల నుండి జిల్లా కలెక్టర్ గారికి రెండు సంవత్సరాల నుండి దరఖాస్తులు ఇచ్చినా కూడా అక్రమ మట్టి తోలకాల పైన అక్రమ ఇటుక బట్టీల పైన ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈరోజు ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్ తో మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపినారు.అంతేకాకుండా ఎన్నో సంవత్సరాల నుండి ఏజెన్సీ ప్రాంతంలోని 1/70 చట్టానికి విరుద్ధంగా ధర్మపురం రెవెన్యూ, కొత్తపేట రెవేన్యూ, గంధంపల్లి రెవేన్యూ మరియు కాసినపల్లి రెవేన్యూ పరిధిలో గిరిజనేతరులు అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలను తొలగించాలి జిల్లా అధికారులు చిత్తశుద్ధితో అనుమతులు లేని ఇటుక బట్టీల పై ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ వారు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాం ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు తాటి సుధాకర్,ఉపాధ్యక్షులు మంకిడి సురేష్ డివిజన్ అద్యక్షులు తాటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల బైపాస్ రోడ్డుకు నితిన్ గడ్కరీ పచ్చజెండా

## ఎమ్మెల్యే వినతిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి

**జడ్చర్ల, తెలంగాణ సేన న్యూస్ :** జడ్చర్ల సమగ్రాభివృద్ధిలో భాగంగా జడ్చర్ల బైపాస్ రోడ్ ను నిర్మించాలన్న వినతిపై కేంద్ర రోడ్లు, జాతీయ రహదారుల శాఖామంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు.సోమవారం తెలంగాణ పర్యటనకు వచ్చిన గడ్కరీని కన్హా శాంతివనం వద్ద జడ్చర్ల బైపాస్ రోడ్డు విషయంగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణతో కలిసి వినతిపత్రం సమర్పించామని మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. జడ్చర్ల- హైదరాబాద్ జాతీయ రహదారి నెంబర్ 44 ను, జడ్చర్ల-కల్వకుర్తి జాతీయ రహదారి నెంబర్ 167 తో అనుసంధానం చేస్తూ ఈ బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్ర మంత్రిని కోరామని చెప్పారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన జడ్చర్ల అరబిందో ఫార్మా, విరిచో పెట్రో కెమికల్స్, హెటిరో, హిందూస్థాన్ అన్ లీవర్ లాంటి సుప్రసిద్ధమైన పరిశ్రమలకు నెలవుగా ఉన్న ఫార్మా సెజ్ కు కూడా కేంద్రమని అన్నారు. అలాగే నర్సీ మాంజీ యూనివర్సిటీ, స్వామి నారాయణ్ గురుకుల్, ఉడ్ ల్యాండ్ ఇంటర్నేషనల్ స్కూల్, శ్లోకా ఇంటర్నేషనల్ స్కూల్ లాంటి విద్యా సంస్థలు ఉన్న ఎడ్యుకేషన్ హబ్ అని గడ్కరీకి వివరించారు. దీనితో పాటుగా అలంపూర్ జోగుళాంబ శక్తి పీఠం, మంత్రాలయం, గంగాపురం లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం లాంటి క్షేత్రాలకు వెళ్లడానికి కూడా జడ్చర్ల ప్రధాన రహదారి అన్నారు. 44 వ నెంబర్ జాతీయ రహదారి, 167 వ నెంబర్ జాతీయ రహదారి తో



పాటుగా వనపర్తి- జడ్చర్ల వెళ్లే స్టేట్ హైవే నెంబర్ 23, రైల్వే డబుల్ లైన్ కూడా ఉందని కేంద్ర మంత్రికి అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ కారణంగా జడ్చర్ల పట్టణంలో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా ఉంటుందన్నారు. ఈ రద్దీని నివారించడానికి నేషనల్ హైవే 44, నేషనల్ హైవే 167 ను అనుసంధానిస్తూ 4 కి.మీ. బైపాస్ రోడ్డు నిర్మిస్తే సరిపోతుందని, ఇది జడ్చర్ల ప్రాంత అభివృద్ధిలో మరో మైలురాయి అవుతుందని నితిన్ గడ్కరీకి విపులీకరించారు. కాగా ఈ విషయంగా గడ్కరీ సానుకూలంగా స్పందించారని, జడ్చర్ల బైపాస్ రోడ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు.

# కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను పాటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

## ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసుల హత్యఖండను నిలిపివేయాలి

## కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు




**హన్మకొండ, తెలంగాణ సేన న్యూస్ :** ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి మావోయిస్టు పార్టీ నాయకులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు చేపట్టాలని కాకతీయ యూనివర్సిటీలోనీ వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఆఫీస్ నుండి యూనివర్సిటీ మొదటి గేటు వరకు శాంతిర్యాలి నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ భారత్ బచావో నుండి విచ్చేసిన రిటైర్డ్ టీచర్ రాంబ్రహ్మం మాట్లాడుతూ మధ్యభారత దేశంలోని దండకారణ్యంలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ నీ రద్దు చేసి ఆదివాసులపై జరుగుతున్న మరణహనాన్ని ఆపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గత పన్నెండు రోజులుగా ఆపరేషన్ కర్రె గుట్టల పేరుతో అక్కడ మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో కేంద్ర పారా మిలిటరీ బలగాలు వివిధ రాష్ట్రాల సంయుక్త బలగల ఆధ్వర్యంలో కొనసాగుతున్న కుంబింగ్ నీ నిలిపివేసి బలగాలను వెంటనే వెనక్కి పంపాలని వారు కేంద్ర ప్రభుత్వానికి కోరారు. ఈ దేశ మూలవాసుల పైన పారా మిలిటరీ బాలగాలు యుద్ధం చేయడం తగదని దేశ సరిహద్దులో ఉండాల్సిన సైనికులు మధ్య భారత దేశంలో ఉన్న ఆదివాసులపై యుద్ధం చేయడం అప్రజాస్వామికమని, మరో ప్రక్క ప్రభుత్వంతో శాంతి చర్చలు జరపడానికి మావోయిస్టులు మేము సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే ఫలు దాఫాలుగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన, కేంద్ర ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం వెనుక బీజేపీ ప్రభుత్వం అడవులలో ఉన్న అపారమైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు బహుళ జాతి కంపెనీలకు అప్పగించడానికి అడ్డంకిగా ఉన్న మావోయిస్టులను, ఆదివాసులను లేకుండా చేయాలనే కుట్రలో భాగంగానే ఈ ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని వారన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, పిడిఎస్యు జిల్లా సెక్రటరీ మర్రి మహేష్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు శివ, భారత్ బచావో నుండి వెంగల్ రెడ్డి, రాంబ్రహ్మం, రాజా మహమ్మద్, సాదానందం, అరసం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మార్క శంకర్ నారాయణ లతో పాటు విద్యార్థి సంఘ నాయకులు ఉప్పుల శివ, మహేష్, శివ, రాజేష్, సన్నీ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# ఆర్ ఎం పీ లు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



**బైంసా:మే 05:తెలంగాణ సేన న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ప్రథమ చికిత్సలు చేస్తున్న ఆర్ఎంపిపీ ఎంపీలు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు మోహన్ సూచించారు, సోమవారం కుబీర్ మండల కేంద్రంలో నర్సింగ్ అసిస్టెంట్ కోర్సును పూర్తి చేసుకున్న ఆర్ఎంపీలకు సర్టిఫికెట్ల ప్రధాన కార్యక్రమంలో మాట్లాడారు, ప్రభుత్వ నిబంధనల అనుసరించి ప్రథమ చికిత్సలు అందించాలని సూచించారు, ప్రస్తుతం ఇకనైనా ఆర్ఎంపీలను గుర్తించి శిక్షణ అందించాలని తెలిపారు, భారత ప్రభుత్వ రంగ సంస్థ సాక్ష్యం స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో 20 మందికి 6 నెలల కాలంగా శిక్షణ అందించి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో సాక్ష్యం తెలంగాణ ఇంచార్జ్ సౌజన్య, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి గంధం పోశెట్టి, కుబీర్ మండల అధ్యక్షులు శంకర్, జిల్లా సమన్వయకర్త మన్య గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నాయకులు, అభిమానులు

## ఏరియా ఆస్పత్రిలో గునిగంటి కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదినోత్సవాలు



**మహుబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన మే :** డోర్నకల్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ పేరిట ప్రత్యేక పూజలు,ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు.20 కిలోల భారీ కేక్ కట్ చేసిన రాంరెడ్డి, కమలాకర్.వాడవాడల్లో కేక్ కటింగ్‌లు.. స్వీట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు రావుల రాం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్, సీనియర్ నాయకులు ప్రమోద్ రెడ్డి, యువజన జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు సందీప్, చిన్నగూడూరు మాజీ వైస్ ఎంపీపీ పెల్లి బిక్కు నాయక్ పట్ల కిరణ్ %ర్% సెల్ అధ్యక్షులు వెంకన్న వీరన్న, మండల, గ్రామ పార్టీ అధ్యక్షుడు సత్యం, రమేష్,నాయకులు బిక్కు, మండల ప్రధాన కార్యదర్శి పట్ల కిరణ్, శేఖర్ పాల్గొన్నారు.

# మే 8న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి




**మహుబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన మే :** రైతాంగ సమస్యల పరిష్కారానికి అఖిల భారత ఐక్య రైతు సంఘం( ఏఐయుకేస్) ఆధ్వర్యంలో మే 8న చలో హైదరాబాదును జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. గత 11 సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగ పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు. దేశ ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏ ఐ యు కె ఎస్ )ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర కేంద్రాలలో మే 8న జరుగు నిరసన ధర్నాలు జయప్రదం చేయాలని ఆయన రైతాంగానికి పిలుపునిచ్చారు. రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం చేసి రైతు ఆత్మహత్యలు ఆపుతానని బహుళజాతి కార్పోరేట్ కంపెనీలు విత్తనాలపై ఎరువులపై కొనసాగుతున్న గుత్తాధిపత్యాన్ని రద్దు చేస్తానని ఇచ్చిన హామీలు నీటి మీద రాతలు మారినాయని అన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగానికి రుణాల మాఫీ చట్టం వర్తింప చేయాలని ఆయన కోరారు. పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ లను వ్యవసాయ తదితర అనుబంధ రంగాల కు సబ్సిడీలో ఇవ్వాలని ఆయన కోరారు. 58 సంవత్సరాలు నిండిన రైతుకు నెలకు 9000 పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ మిగులు భూములు ట్రస్ట్ భూములు ఇతర రకాల ప్రభుత్వ ఆధీన భూములను రైతాంగానికి పంచాని చంద్రన్న డిమాండ్ చేశారు. ఇంకా రైతాంగం ఎదుర్కొంటున్న తదితర డిమాండ్ల పరిష్కారాన్ని కోరుతూ ఈనెల హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద జరుగు ధర్నాకు రాష్ట్రంలోని రైతాంగం పెద్ద ఎత్తున కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో లిరైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పైడ్ల యాకయ్య సహాయ కార్యదర్శి పల్లెల పాపారావు జిల్లా నాయకులు ఊడుగుల రాములు వెంకటయ్య పాల్గొన్నారు.

# విద్య ద్వారానే అన్ని సాధ్యం టి రాజు

## టీ వై ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత లైబ్రరీ సేవలు



**తెలంగాణ సేన మే :** విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్య ద్వారానే అన్ని సాధ్యమని టీ వై ఆర్ ఫౌండేషన్ చైర్మన్ తలకొక్కుల రాజు అన్నారు, సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ టీ వై ఆర్ ఫౌండేషన్ చైర్మన్ టి రాజు మాట్లాడుతూ టి వై ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయం విజ్ఞాన కేంద్రం మరియు కెరీర్ గైడెన్స్ అందుబాటులో ఉందని, గత కొన్ని సంవత్సరాలుగా గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పక్కన టీ, వై, ఆర్,భవనంలో ఉచిత గ్రంథాలయం విజ్ఞాన కేంద్రం కెరీర్ గైడెన్స్ కొనసాగించడం జరుగుతుందని గజ్వేల్ మరియు పరిసర ప్రాంతాలవారు ఎంతోమంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని, సంతోషం వ్యక్తం చేశారు అలాగే ఈ సేవలు పొందిన వారు ఎంతోమంది ఉన్నత ఉద్యోగాలు సాధించారని గుర్తు చేశారు, అలాగే విద్యతోపాటు విజ్ఞానం, జనరల్ నాలెడ్జ్ అవసరమని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత గ్రంథాలయలు ఏర్పాటు చేసి మెటీరియల్స్ అందజేయడం జరిగిందని రానున్న రోజుల్లో టీవైఆర్ ఫౌండేషన్ ద్వారా మరిన్ని విస్తృత సేవలు అందిస్తామని అలాగే ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని, విద్యార్థినీ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదినం సందర్భంగా అల్పాహారం పంపిణీ



**తెలంగాణ సేన మే :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద సోమవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదినం సందర్భంగా అల్పాహారం పంపిణీ చేయడం జరిగిందని ఉప్పల శ్రీనివాస్ గుప్తా రాజకీయ వ్యాపార రంగంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఉప్పల శ్రీనివాస్ గుప్త ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిషత్తు లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో నేతి శ్రీనివాస్, కైలాస ప్రభాకర్,తోట బిక్షపతి, ఆదిమూలం నారాయణ, దొంతుల సత్యనారాయణ, కొమరవెల్లి ప్రవీణ్, ఉత్తునూరు సంపత్, బ్రాహ్మణపల్లి బిక్షపతి, పాల్గొన్నారు.

# ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో కార్పోరేటర్ గంగాధర్ రెడ్డి బేరి రామచందర్ యాదవ్



**తెలంగాణ సేన మే :** శేర్లింగంపల్లి తెలంగాణ సేన న్యూస్ :గచ్చిబౌలి డివిజన్ నియర్ గుల్ మోర్ పార్క్ కాలనీ డొమినోస్ బిల్డింగ్ 3 అంతస్తు ఐ కాన్స్ జిమ్ ప్రొప్రైటర్ కె సాయికిరణ్ యాదవ్ ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గుల్ మోర్ పార్క్ కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసిం, మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం మన ఆరోగ్యం మనం కాపాడుకోవాలి ప్రతి ఒక్కరు ప్రతిరోజు వ్యాయామం చేయాలి అని అన్నారు కార్యక్రమంలో బంజారా మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హనుమంతు నాయక్, నేతాజీ నగర్ కాలనీ కే నరసింహ యాదవ్, కే విట్టల్ యాదవ్, కే యాదయ్య యాదవ్, కే రాము యాదవ్, ఉపాధ్యక్షుడు రాయుడు, బెస్త అంజయ్య, ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రొప్రైటర్ సాయికిరణ్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు మునుముందు ఇంకా వ్యాపార రంగంలో ముందుకు రావాలని అభివృద్ధి సాధించాలని ఆశీర్వదించారు ఐ కాన్స్ జిమ్ ప్రొప్రైటర్ కే సాయి కిరణ్ యాదవ్ సంప్రదించవలసిన సెల్ ఫోన్ నెంబర్ 8096922264,8686480906.

# కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట తెలంగాణ సేన :** నేడు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన రెండు కోట్ల నలభై లక్షల విలువ గల కళ్యాణ లక్ష్మి,షాది ముభరక్ చెక్కులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎమ్మార్వోలు మరియు ఇతర అధికారులు అధికారులు పాల్గొన్నారు.

# భారతీయులకు థాయ్‌లాండ్ గుడ్‌న్యూస్ పర్యాటకులకు మరికొద్దిరోజులు వీసా ఫ్రీ ఎంట్రీ



భారతీయ పర్యాటకులకు థాయ్‌లాండ్ శుభవార్త చెప్పింది. ఆ దేశంలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు కీలక నిర్ణయాన్ని తీసుకున్నది. ప్రభుత్వం వీసా ఫ్రీ ఎంట్రీ గడువును పొడిగించింది. భారతీయులకు మాత్రమే వీసా ఫ్రీ ఎంట్రీ పాలసీని నిరవధికంగా పొడిగించింది. గతంలో నవంబర్ 11 వరకు వీసా ఫ్రీ ఎంట్రీ గడువు ఇచ్చింది. ప్రస్తుతం మరో రెండునెలలు పొడిగించింది. దాంతో మరో రెండునెలల పాటు థాయ్‌లాండ్‌లోనే వీసా లేకుండా ఉండొచ్చు. టూరిజం అథారిటీ ఆఫ్ థాయ్‌లాండ్ జారీ చేసిన అడ్వైజరీ ప్రకారం.. భారతీయ పౌరులు వీసా లేకుండా 60 రోజుల పాటు థాయ్‌లాండ్‌లో ఉండవచ్చని పేర్కొంది. భారతీయ పౌరులు ఇంతకంటే ఎక్కువ సమయం ఉండాలనుకుంటే ఇమ్మిగ్రేషన్ కార్యాలయానికి వెళ్లి మరో 30 రోజుల గడువును పొడిగించు కోవచ్చని పేర్కొంది. ఇక థాయ్‌లాండ్‌లో ప్రముఖ బీచ్‌లు ఉన్నాయి. ఫై ఫై ఐలాండ్, ఫుకెట్, క్రాబీ, కోరల్ ఐలాండ్, పట్టాయా బీచ్‌లకు ప్రసిద్ధి. ఈ బీచ్‌లలో ఎంజాయ్ చేయొచ్చు. ప్రతి సంవత్సరం ప్రపంచం నలుమూలల నుంచి లక్షలాది మంది పర్యాటకులు ఈ బీచ్‌లకు వస్తుంటారు. అదే సమయంలో సన్‌సెట్ సైతం అద్భుతంగా ఉంటుంది. థాయ్‌లాండ్ బీచ్‌లతో పాటు చారిత్రక ఆలయాలు సైతం ఉన్నాయి. వాస్తు నిర్మాణాలకు ప్రసిద్ధి చెందిన అనేక దేవాలయాలు ఉన్నాయి. ఇందులో పట్టాయాలో ఉన్న 'సెంచరీ ఆఫ్ ట్రూత్', 'అయుతయ', 'వైట్ టెంపుల్', 'ది గ్రాండ్ ప్లేస్' ఉన్నాయి.

# బాగా అతిగా ఆహారం తిన్నారా ఇలా చేస్తే సులభంగా జీర్ణమవుతుంది



పండుగలు లేదా ఇతర శుభ కార్యాల సమయంలో, బయట రెస్టారెంట్లలో తిన్నప్పుడు కాస్త ఆహారాన్ని ఎక్కువగానే తింటుంటారు. దీంతో పొట్ట చాలా హెవీ అవుతుంది. ఇది సహజమే అయితే ఇలా తిన్నప్పుడు తిన్న ఆహారం జీర్ణం అయ్యేందుకు కాస్త సమయం ఎక్కువగానే పడుతుంది. బాగా హెవీగా మీల్స్ చేసినప్పుడు ఆయాసం కూడా వస్తుంది. అయితే ఇలాంటి సందర్భాల్లో పలు చిట్కాలను పాటించడం వల్ల మీ జీర్ణశక్తిని పెంచుకోవచ్చు. దీంతో తిన్న ఆహారం త్వరగా, సులభంగా జీర్ణమవుతుంది.

**వాకింగ్ చేయాలి..**

బాగా అతిగా ఆహారం తీసుకున్న తరువాత 10 నిమిషాలు గ్యాప్ ఇచ్చి నెమ్మదిగా కాసేపు వాకింగ్ చేయాలి. దీంతో పొట్టలో ఉండే అసౌకర్యం పోతుంది. గ్యాస్, అసిడిటీ రావు. అజీర్తి ఉండదు. ఆహారం త్వరగా జీర్ణం అయ్యేందుకు ఈ వాకింగ్ ఎంతగానో ఉపయోగపడుతుంది. దీన్ని ఎప్పుడంటే అప్పుడు చేయవచ్చు. కానీ మరీ వేగంగా నడవకూడదు. ఒక మోస్తరు నడక చాలు. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి.

**గోరు వెచ్చని నీరు..**

బాగా అతిగా భోజనం చేసిన అనంతరం ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగాలి. దీని వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. అలాగే హెర్బల్ టీ లను కూడా తాగవచ్చు. ముఖ్యంగా అల్లం, పెప్పర్‌మింట్, కమోమిల్ వంటి హెర్బల్ టీలను సేవిస్తుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. దీంతో గ్యాస్ కూడా ఉండదు. ఇక చాలా మంది అతిగా ఆహారం తినప్పుడు శీతల పానీయాలను సేవిస్తుంటారు. ఇలా చేయడం మంచిది కాదు. చల్లని పానీయాల వల్ల జీర్ణక్రియ మరింత ఆలస్యం అవుతుంది. దీంతో గ్యాస్ సమస్యలు వస్తాయి. కనుక అతిగా ఆహారం తింటే వేడి పానీయాలనే తాగాల్సి ఉంటుంది.

**మైండ్ రిలాక్స్..**

ఎక్కువ ఆహారం తిన్నప్పుడు సహజంగానే మనం టెన్షన్‌కు గురవుతాం. దీని వల్ల కూడా జీర్ణక్రియపై ప్రభావం పడుతుంది. దీంతో గ్యాస్ వస్తుంది. అలాంటప్పుడు మైండ్‌ను రిలాక్స్‌డ్‌గా ఉంచుకోవాలి. ఒత్తిడి లేకుండా ధ్యానం చేయాలి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. ఫలితంగా జీర్ణ వ్యవస్థపై ప్రభావం పడదు. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. భోజనం చేసిన అనంతరం కొన్ని సోంపు గింజలను నోట్లో వేసుకుని నమిలి తినడం వల్ల ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. సోంపు గింజలు జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. అజీర్తి నుంచి బయట పడేలా చేస్తాయి. గ్యాస్‌ను తగ్గిస్తాయి. దీంతో జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**వెల్లకిలా పడుకోవడం..**

అతిగా ఆహారం తిన్న తరువాత కొందరు ఆయాసం తట్టుకోలేక బెడ్‌పై వెల్లకిలా పడుకుంటారు. ఇలా అసలు చేయకూడదు. ఇలా చేయడం వల్ల గ్యాస్ పైకి వస్తుంది. దీంతో సమస్యలు మరింత పెరుగుతాయి. కనుక బాగా ఆహారం తిన్నాక వీలున్నంత సేపు కూర్చుని ఉండాలి. లేదా వాకింగ్ చేయాలి. దీంతో జీర్ణ సమస్యలు ఏర్పడకుండా చూసుకోవచ్చు. భోజనం చేసిన అనంతరం వేసే యోగాసనం ఒకటి ఉంది. అదే వజ్రాసనం. దీన్ని భోజనం చేశాక వేయవచ్చు. ఈ ఆసనాన్ని వేయడం వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. గ్యాస్ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి.

# ఈ అలవాట్లు మీకు ఉన్నాయా అయితే మీ జీర్ణవ్యవస్థ పని అయిపోయినట్లే



చాలా మందికి జీర్ణ సమస్యలు అయితే వస్తుంటాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. మనం పాటించే జీవన విధానంతోపాటు తీసుకునే ఆహారం, ఇతర అంశాలు కూడా మన జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపిస్తాయి. అయితే కొన్ని రకాల అలవాట్ల వల్ల మాత్రం మన జీర్ణవ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. వాటిని పాటించడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. మంచి అలవాట్లో జీర్ణవ్యవస్థ ఆరోగ్యం బాగుపడుతుంది. కానీ చెడు అలవాట్లు ఉంటే మాత్రం జీర్ణ వ్యవస్థ పని అయిపోయినట్లే అని వైద్యులు చెబుతున్నారు. ఈ అలవాట్లు గనక మీకు ఉన్నాయో లేదో ఒకసారి చెక్ చేసుకోండి.

**సమయానికి భోజనం చేయాలి..**

రోజూ ఉదయం, మధ్యాహ్నం, రాత్రి 3 పూటలా ఒకే సమయానికి భోజనం చేయాలి. అది కూడా త్వరగా భోజనం చేయాలి. రోజూ ఇష్టం వచ్చిన సమయానికి ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు గాడి తప్పుతుంది. దీంతో జీర్ణ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా గ్యాస్, అజీర్ణం, మలబద్దకం, కడుపు నొప్పి వస్తాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం అస్తవ్యస్తంగా మారుతుంది. కనుక రోజూ ఒకే సమయానికి, అది కూడా త్వరగా తినడం అలవాటు చేసుకోండి. దీని వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఇక రోజూ ఆరోగ్యకరమైన ఆహారాలనే తినండి. చాలా మంది జంక్ ఫుడ్, నూనె పదార్థాలను అధికంగా తింటుంటారు. వీటి వల్ల కూడా జీర్ణ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. కనుక ఈ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాలను తినాల్సి ఉంటుంది.

**నిద్ర..**

చాలా మంది అన్ని అలవాట్లను సరిగ్గానే పాటిస్తుంటారు. కానీ నిద్ర విషయంలో మాత్రం తప్పు చేస్తుంటారు. రాత్రి చాలా ఆలస్యంగా నిద్రపోతుంటారు. ఉదయం కూడా నిద్ర ఆలస్యంగా లేస్తుంటారు. ఇలా జరుగుతుండడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. అజీర్తి సమస్య వస్తుంది. అలాగే జీవ గడియారం సక్రమంగా ఉండదు. కనుక జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే త్వరగా నిద్రపోయి త్వరగా నిద్రలేవాలి. అలాగే అతిగా కూడా నిద్రించకూడదు. రోజుకు తగినన్ని గంటలపాటు నిద్రించడం వల్ల జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

**ఆహారం మానేయడం..**

కొందరు ఆహారాలను సరిగ్గా తీసుకోరు. ఉదయం, మధ్యాహ్నం లేదా రాత్రి భోజనం మానేస్తుంటారు. లేదా ఆలస్యంగా తింటుంటారు. అస్తవ్యస్తమైన ఆహార నియమాలను కలిగి ఉంటారు. ఇలా కలిగి ఉండడం కూడా మంచిది కాదు. దీంతో కూడా జీర్ణ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. కనుక సమయానికి భోజనం చేయాలి. అలాగే భోజనం మానేయకూడదు. దీని వల్ల బరువు పెరుగుతారు తప్ప తగ్గరు. బరువు పెరుగుతామన్న భయం ఉంటే ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇవి బరువును తగ్గించేందుకు సహాయం చేస్తాయి.

**బ్రేక్‌ఫాస్ట్ తప్పనిసరి..**

చాలా మంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను మానేసి నేరుగా మధ్యాహ్నం లంచ్ చేస్తుంటారు. ఇలా అస్సలు చేయకూడదు. ఎందుకంటే ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మానేసే వారు రోజులో మిగిలిన సమయంలో భోజనం అధికంగా తింటారని సైంటిస్టులు చెబుతున్నారు. కనుక ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను ఎక్కువగానే తీసుకోవాలి. అందులో ప్రోటీన్లు, కొవ్వులు, కార్బొహైడ్రేట్లు ఎక్కువగా ఉంటే మంచిది. ఇక మధ్యాహ్నం ఒక మోస్తరుగా భోజనం చేయాలి. రాత్రి ఎంత తక్కువ తింటే అంత మంచిది. అంతే కానీ ఏ పూట కూడా భోజనం మానేయకూడదు. ఇది జీర్ణ సమస్యలను కలగజేస్తుంది. జీర్ణ వ్యవస్థకు చేటు చేస్తుంది. ఇలా కొన్ని అలవాట్లలో మార్పులు చేసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# సోడా రామకృష్ణ అయిదు సంవత్సరాల పరిపాలన పూర్తి



**తెలంగాణ సేన న్యూస్, వరంగల్ :** సోడా రామకృష్ణ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎదిగిన సామాజిక ,రాజకీయ నేత..ఎస్సీ వర్గీకరణతో అనేక సామాజిక ఉద్యమాల్లో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో చురుకుగా పని చేసిన నాయకుడు. ఎమ్మార్పి ఎస్ వరంగల్ నగర అధ్యక్షులుగా ఎన్నో కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి నాయకత్వ లక్షణాలను మెరుగుపరుచుకున్నాడు. పరకాల మున్సిపల్ చైర్మన్ ఎస్సీ రిజర్వుడు అయిన నేపథ్యంలో సోడా అనిత రామకృష్ణ ఎన్నికల్లో పోటీ చేసి అన్ని వర్గాల ప్రజల ఆదరణతో గెలుపొంది చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించారు. పరకాల ప్రజలకు అద్భుతమైన పరిపాలన అందించారు.5 ఏళ్ల పాటు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమమైన పరిపాలన అందించారు.ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు అవకాశాలు వస్తే ఎంత అద్భుతమైన పరిపాలన చేస్తారో సోడా అనిత – రామకృష్ణ నిరూపించారు.చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పరకాల పట్టణ అభివృద్ధి గణనీయంగా ముందుకు సాగింది. పరకాల పట్టణ సమగ్రాభివృద్ధి మీద తన ముద్రను వేశారు.అవినీతి, అక్రమాలు, బంధుప్రీతి ,రాజకీయ పక్షపాత ధోరణి వంటివి తన పాలనలో చోటు చేసుకోకుండా నీతి,నిజాయితీ, పారదర్శకతతో కూడిన గొప్ప పరిపాలనను రామకృష్ణ అందించారు. ప్రజాస్వామిక విలువలను అణువణువునా పాటించారు.కరోనా సమయంలో కూడా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించారు.ఇంత ఉత్తమమైన పరిపాలన చేసినందుకే రాష్ట్ర గవర్నర్ నుండి ఉత్తమమైన మున్సిపాలిటీ గా, ఉత్తమ మున్సిపల్ చైర్మన్ గా అవార్డు అందుకున్నారు.తను ఎదిగిన వచ్చిన ఉద్యమ మూలాలు మరువకుండ గౌ.శ్రీ మంద కృష్ణ మాదిగ ఇచ్చిన ఉద్యమ పిలుపులకు తన శక్తి కొలది సహాయ సహకారాలు అందించుకుంటూ వస్తున్నారు..శ్రీ మంద కృష్ణ మాదిగ గారి నుండి పొందిన స్ఫూర్తి నన్ను నడిపిస్తోందని రామకృష్ణ బహిరంగనే ప్రకటిస్తుంటారు.సోడా రామకృష్ణ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నాం.ఈ కార్యక్రమంలో నాతో పాటుగా ఎమ్మార్ పి ఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ, ఎమ్మార్ పి ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, %మీాఖీ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ, %మీాఖీ ఖఖ% ఇంచార్జి కుమ్మరి శ్రీనాథ్ మాదిగ, %వీ=ూా% హన్మకొండ మండల నాయకులు రాజేష్ , ఎర్ర రాము , వరదరాజు , దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



**నర్సంపేట తెలంగాణ సేన :** జనగణన ,కులగణనతో వెనుకబడిన అన్ని వ%ఇ%ర్గాల వారికి న్యాయం దేశ అభివృద్ధికి మార్గదర్శిని, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనం...బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ జనగణన తో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి చిత్రపటానికి వరంగల్ రోడ్ సర్కిల్ లో గల అమరవీరుల స్థూపం దగ్గర నర్సంపేట పట్టణ బీజేపీ నాయకులతో కలిసి పాలభిషేకం చేసిన బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ....... మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు, జనగణన మరియు కులగణన సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో ముఖ్యమైన విషయమని, 1872 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని, చివరిగా 2011 లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు, ఈ వివరాలు సేకరించడం ద్వారా వెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, రిజర్వేషన్ల విధానం, వనరుల పంపిణీ, విద్యా ,ఉద్యోగం మరియు ఎన్నో ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నారు, కులాల వాస్తవ జనాభా, ఆర్థిక పరిస్థితి, వారు ఏ ప్రదేశాలలో ఉన్నారో తెలుసుకుని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చన్నారు, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో డేటా సేకరణ చాలా సులువని, జనగణన ఒక దేశం అభివృద్ధికి మార్గదర్శిని అని అలాగే, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమని అన్నారు, మనందరం ఇందులో భాగస్వాములవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ,బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శులు చేను నరేష్, సామల ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు పొనుగోటి రవీంద్ర చారి, దుగ్యాల సమ్మయ్య, ఠాకూర్ శివాంజన్ సింగ్, నూనె రంజిత్, రూరల్ నాయకులు బట్టు మదన్, తాళ్లపల్లి రాము, బూసాని సుదర్శన్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్, కార్యదర్శి చిలువేరు అన్వేష్, నర్సంపేట యువ మోర్చా అధ్యక్షులు తప్పెట్ల సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలి



రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలి

**తెలంగాన సేనా న్యూస్, వరంగల్ :** నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్, బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా దేశాలకు చెందిన వ్యక్తులు అక్రమంగా నివాసం ఉంటూ, పౌరసత్వం లేని పరిస్థితుల్లో అబద్ధ పత్రాలతో ప్రభుత్వ సేవలను పొందుతున్నారని మాకు సమాచారం అందింది.ఇది రాష్ట్ర భద్రతకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని భావిస్తున్నాము. ఈవిధంగా విదేశీ జాతీయులు అక్రమంగా నివాసం ఉండటమే కాకుండా, కొన్ని చోట్ల అక్రమ కార్యకలాపాలలో కూడా పాల్గొంటున్నట్లు సమాచారం ఉంది. ఇది స్థానిక ప్రజల భద్రతకు, సౌకర్యాలకు తీవ్ర నష్టం కలిగించగలదు.అందువల్ల మీ అధికార పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఈ విదేశీ అక్రమ వలసదారులపై వెంటనే విచారణ జరిపి, వారిని గుర్తించడముతో పాటు, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి వారిని తక్షణమే వెనక్కి పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కి విన్నపించుకోవడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత సీనియర్ నాయకులు దుగ్యాల సమ్మయ్య మల్యాల సాంబమూర్తి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శి సామల ప్రవీణ్ కుమార్, చేను నరేష్,వేల్పుల విక్రం బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షుడు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్, బీజేవైఎం కార్యదర్శి చిలివేరు అన్వేష్, చొప్పరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

**జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**



**నర్సంపేట తెలంగాణ సేన :** దేశవ్యాప్తంగా ఉన్న అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని వారందరికీ లేబర్ శాఖ ద్వారా సంక్షేమ పథకాలు అందజేయాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు.ఈరోజులిఐస్ క్రీమ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షుడు కొమురయ్య అధ్యక్షతన సమావేశంలి జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన %దీ=ుఖ% జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ దేశంలో నాలుగున్నర కోట్ల మంది కార్మికులు రోజువారీగా పనులు చేసుకుంటూ కార్మిక చట్టాల అమలుకు దూరంగా ఉంటున్నారని వారందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే పార్లమెంటులో సమగ్ర బిల్లు పెట్టి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా చట్ట సవరణలు చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 20న దేశవ్యాప్తంగా అసంఘటిత కార్మికులు సమ్మె చేయబోతున్నారని ఆ సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశానంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా చెరుపల్లి కొమరయ్య, కార్యదర్శిగా ఎండి అజీమ్, ఉపాధ్యక్షులుగా సలేంద్ర చేరాలు, కోశాధికారిగా గుండు స్వామి, కమిటీ సభ్యులుగా అన్నే బోయిన రాజు, జి సారయ్య, రాజు, మహేందర్ ,నరసయ్య ,శ్రీను బద్రు, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# భైంసా పట్టణ సిఐ కి జీ రియల్ హీరోస్ 2025 అవార్డు





**భైంసా:మే 05:తెలంగాణ సేన న్యూస్ :** భైంసా పట్టణా టౌన్ సీఐ గోపీనాథ్ కు రెండు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకొని తన సేవా దృక్పథాన్ని మరోసారి నిరూపించారు. ప్రజా సేవ, న్యాయ పరిరక్షణ, నిఖార్సైన చట్ట అమలు వ్యవస్థను పకడ్బందీగా అమలుపరుస్తున్నందుకు గాను జీటీవీ వారు అవార్డును అందజేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 'బెస్ట్ పోలీస్ అవార్డు' అందజేశారు,ఈ అవార్డు ప్రజలలో భద్రతా భావన కలిగించే విధంగా పనిచేసే పోలీసులకు గౌరవంగా ఇవ్వబడుతుంది. సీఐ ఆధ్వర్యంలో భైంసాలో శాంతి పరిరక్షణ, కమ్యూనిటీ పోలీసింగ్, విద్యార్థుల నేర ప్రవృత్తిని అరికట్టే కార్యక్రమాలు, మహిళల భద్రతపై ప్రత్యేక చర్యలు, రాత్రి గస్తీ వ్యవస్థలో ఆధునీకరణ వంటి అనేక వినూత్న కార్యక్రమాలు అమలులో ఉన్నాయి.భైంసా ప్రజలతో కలిసిమెలిసి పనిచేసే ప్రజల పోలీస్‌గా ఆయనను గుర్తించవచ్చు. గోపీనాథ్ ఈ పురస్కారాలు పోలీస్ విభాగానికి మరింత గౌరవాన్ని తెచ్చాయి. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు కొనియాడారు.

# టీ పీ ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం




**హన్మకొండ, తెలంగాణ సేన న్యూస్ :** హన్మకొండ లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ ఆర్ నాగభూషణం, కో కన్వీనర్లు మెంతేన సంజీవన్న, రమాదేవి అంబన్న, వరంగల్, హన్మకొండ జిల్లా కార్యదర్శి ప్రవిన్ కుమార్ కో కన్వీనర్ రాంబాబు,బానోతు రామారావుతో పాటు తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లాల అధ్యక్షులు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు నాగభూషణం, హైదరాబాద్ జనరల్ సెక్రటరీ కోల్లురి అంజన్న, భువనగిరి రాష్ట్ర కమిటీ సభ్యుడు కావాలి యాదయ్య,ఉమ్మడి మాహబుబ్ నగర్ జిల్లా కార్యదర్శి సుధాకర్, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మేకల ఎల్లన్న, హన్మకొండ వరంగల్ జిల్లాఅధ్యక్షుడు ప్రవీణ్ కూమార్,జనగాం కుమార్, సోమన్న ,అదిలాబాద్ జిల్లా బానోతు రామారావు కోకన్వీనర్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జైపాల్ సింగ్ జనగాం జిల్లాఅధ్యక్షుడు పాకాల వేంకన్న పేద్దపల్లిజిల్లా అధ్యక్షుడుగుమ్మడి కోమురయ్య భూపాలపల్లిజిల్లా అధ్యక్షురాలు పర్వతక్కకార్యదర్శి పి కే కిరణ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముత్తయ్య కోల్లుఅంజయ్య ప్రధానకార్యదర్శితెలంగాణప్రజా ఫ్రంట్ జిల్లా రాష్ట్ర కమిటీ సమావేశంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# జడ్జి అర్థం నిఖిషా క్రాంతికుమార్ దంపతులకు ఘన స్వాగతం




**తెలంగాణ సేన మే :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త లయన్ వర్ధం రాజు కోడలు వర్ధం నిఖిష జడ్జిగా పట్టా పొంది సోమవారం గజ్వేల్ వచ్చిన సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికిన కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా జడ్జి వర్ధం నిఖిషా క్రాంతి కుమార్ దంపతులకు, లయన్స్ క్లబ్, పద్మశాలి సంఘం, సూర్య నమస్కారాల సభ్యులు, గజ్వేల్ ప్రముఖులు, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ, గజ్వేల్ ముద్దుబిడ్డ ప్రముఖ వ్యాపారవేత్త వర్ధం రాజు పెద్ద కుమారుడు క్రాంతి కుమార్ సతీమణి వర్ధం నికిషా జడ్జిగా పట్టా పొంది గజ్వేల్ కు మొదటిసారిగా వచ్చిన సందర్భంగా వారికి ఘన స్వాగతం తెలపడం సంతోషంగా ఉందని జడ్జిగా బాధ్యతలు స్వీకరించి మంచి పేరు సంపాదించాలని, గజ్వేల్ పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు.

# దండకారణ్యంలో కార్పొరేట్ యుద్ధం!



'మావోయిస్టులపై అంతిమ యుద్ధం' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను చేపట్టింది. అడవంతా పోలీసు క్యాంపులతో నింపేసింది. వేలాది పారామిలటరీ బలగాలు, గ్రేహౌండ్స్ దళాలతో దండకారణ్యాన్ని కొన్ని రోజులుగా జల్లెడ పడుతున్నది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆయుధాలతో అడవి అణువణువునూ శోధిస్తున్నది. ఆదివాసీ గూడేలను తగలబెడుతున్నది. నిర్దాక్షిణ్యంగా ఎన్‌కౌంటర్ పేరిట పచ్చని అడవిలో నెత్తురుటేర్లను పారిస్తున్నది. మావోయిస్టులను.. అమాయక ఆదివాసీ తెగలను ఊచకోత కోస్తున్నది. మారణహోమాన్ని సృష్టిస్తున్నది. మానవహక్కుల హననానికి పాల్పడుతున్నది. హింసతో, అణచివేతతో అడవిలో కల్లోలం రేపుతున్నది.గతేడాది జనవరిలో ప్రారంభమైన ఆపరేషన్ కగార్‌లో అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 500 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారంటే ఎంతటి భీతావహ పరిస్థితి నెలకొన్నదో అర్థం చేసుకోవచ్చు. మానవ హక్కుల ఉల్లంఘన ఏ తీరుగా సాగుతున్నదో ఒక అంచనాకు రావచ్చు. మరోవైపు దండకారణ్యంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని, ఆదివాసులపై జరుగుతున్న దాడిని నిలిపివేయాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ పౌరసమాజం నుంచి అంతే స్థాయిలో డిమాండ్ పెల్లుబుకుతున్నది. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ రజతోత్సవ సభలో లక్షలాది జనం సాక్షిగా వేదికపై నుంచి పిలుపునివ్వడంతో రాజకీయవర్గాల్లోనూ ఒక కదలిక ప్రారంభమైంది. కానీ, కేంద్రం మాత్రం మావోయిస్టు నిర్మూలనే కాదు, అడవిలో మానవ మాత్రుడు ఉండకూడదనే ధ్యేయంతోనే ముందుకు సాగుతున్నట్టుగా స్పష్టంగా తెలిసిపోతున్నది. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతున్నది. మరింతకీ ఈ మావోయిస్టులు ఎవరు? ఎక్కడినుంచి వచ్చారు?అడవుల్లో ఎందుకు మగ్గుతున్నారు? ఆయుధాలు ఎందుకు చేపట్టారు? ఆదివాసులతో వారికి అనుబంధమెక్కడది? వారికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకున్న వైరమేమిటి? స్వజాతి జనులపై ఎందుకోసం.. ఎవరికోసం ఈ హింస? ఎవరి వికాసానికీ రక్తపాతం? ఆపరేషన్ కగార్ ఆంతర్యమేంటి? ఎవరికి లాభం? మరెవరికి నష్టం? అనే మౌలిక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వాటికి జవాబులు కూడా సుస్పష్టం. మావోయిస్టులు దిగంతాల నుంచి ఊడిపడలేదు. శత్రుదేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులు కాదు. ఈ భారతావని బిడ్డలే. మన సోదరీ సోదరులే. ప్రభుత్వాలకు, వాళ్లకు, మనకు మధ్య ఉన్నది కేవలం సిద్ధాంత వైరుధ్యమే. అది శాంతిభద్రతల సమస్య కాదు. ఒక రాజకీయ ఉద్యమం. దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ వివక్షే దానికి కారణం. సూటిగా చెప్పాలంటే భారత రాజ్యాంగంలోని ఆదేశిక స్రూతాల అమలు కోసం ఒక వర్గం తరాలుగా సాగిస్తున్న సాయుధ పోరాటం. బిర్సా ముండా, కుమ్రంభీమ్‌ల ఆశయాల ప్రతిరూపమే నూతన ప్రజాస్వామిక విప్లవం. మరెందుకు మావోయిస్టులపై ఈ ప్రభుత్వాల యుద్ధం అంటారా? దండకారణ్యం గర్భంలో దాగిన లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద కోసం.దశాబ్దాల కిందటనే మైనింగ్ మొదలైనా అదింకా దండకారణ్యమంతటికీ విస్తరించలేదు. అందుకు ప్రధాన కారణం దండకారణ్యాన్ని పొదివి పట్టుకున్న ఆదివాసీలు. ఆ అడవిబిడ్డలకు ఆలంబనగా నిలుస్తున్న మావోయిస్టులు. అందుకే ఖనిజ సంపద దోపిడీకి ఏ అడ్డు లేకుండా చేసుకునేందుకు కార్పొరేట్‌శక్తులు, వాటి అడుగులకు మడుగులొత్తుతున్న కేంద్ర ప్రభుత్వ పాలకులు ఆ ఆదివాసీలు, మావోయిస్టుల ఏరివేతకు కుట్రపూరిత ప్రణాళికలకు సైతం దశాబ్దాల కిందటే తెరలేపాయి.ప్రపంచంలోనే అపారమైన, అత్యంత అరుదైన ఖనిజ నిల్వలకు చిరునామా మన భారతదేశం. అందులోనూ ప్రధానంగా దండకారణ్య ప్రాంతం. మన దేశంలో అటవీ విస్తీర్ణం 2.29 మిలియన్ చ.కి.మీ. ఆ మొత్తం విస్తీర్ణంలో మధ్య భారతంలోని దండకారణ్యం 9.60 శాతం. ఇక ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, పశ్చిమబెంగాల్ తదితర అతిపెద్ద రాష్ట్రాల్లో లక్షలాది చదరపు కిలోమీటర్ల పరిధిలో దండకారణ్యం విస్తరించి ఉన్నది. తెలంగాణ ప్రాంతంలో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలు, ఏపీలో తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఆ పరిధిలోకి వస్తాయి. ఈ అటవీక్షేత్రం లక్షల కోట్ల విలువైన ఖనిజ నిక్షేపాల నిలయం. ఈ దేశ జాతి సంపద. దాని విలువ దశాబ్దకాలం కిందటనే రూ.9 వేల లక్షల కోట్లని ఒక ప్రాథమిక అంచనా. ఇప్పుడది అంతకు రెట్టింపు. ఆ ఖనిజ సంపదపై దశాబ్దాల కిందటనే సామ్రాజ్యవాదుల కన్ను పడింది. 1968లో జపాన్‌కు చెందిన బైలదిల్లా కంపెనీ మైనింగ్ ప్రారంభించి ఇనుప రజను కొల్లగొట్టడం మొదలుపెట్టింది.ఆ తర్వాత టాటా పోస్కో, ఎస్సార్ జిందాల్, రియో టింటో, బీహెచ్‌ఐ, మిట్టల్, వేదాంత రీసోర్సెస్ వంటి విదేశీ కార్పొరేట్ సంస్థలు జతకలిశాయి. ఇప్పుడు ఆ ఖనిజ సంపద దోపిడీకి అదానీ, అంబానీ తదితర దేశీయ కార్పొరేట్ శక్తులు క్యూ కట్టాయి. ఆయా కంపెనీలకు జాతి సంపదను గంపగుత్తగా దోచిపెట్టేందుకు ఢిల్లీ పెద్దలు ఒప్పందాలు చేసుకున్నారు, చేసుకుంటూనే ఉన్నారు. రాబోయే మూడు దశాబ్దాల్లోగా అక్కడి ఖనిజసంపద యావత్‌ను కొల్లగొట్టే లక్ష్యంతో బడా పారిశ్రామికవేత్తలు, వారి కనుసన్నల్లో నడుస్తున్న కేంద్రం ముందుకు సాగుతున్నట్టు స్పష్టంగా తెలిసిపోతున్నది. అదిప్పుడు మరింత విశ్వరూపం దాల్చింది. కాంగ్రెస్ హయాంలో 90వ దశకంలో జన జాగరణ్ పేరిట మొదలైన ఊచకోత ఆ తర్వాత 2005లో సల్వాజుడుంగా రూపాంతరం చెందింది. ఆపై గ్రీన్‌హంట్‌గా, ఆపరేషన్ సమాధాన్ పేరిట ముందుకువచ్చింది. ఇప్పుడు ఆపరేషన్ కగార్ పేరిట కేంద్రం ఏకంగా అంతిమయుద్ధం ప్రకటించింది. యుద్ధరీతులు మారాయేమో కానీ దమననీతి మాత్రం మారలేదు. రూపమేదైనా వాటి లక్ష్యం ఒక్కటే. మైనింగ్ విస్తరింత. అందుకే అడవి పొత్తిళ్ల నుంచి ఆదివాసీల తరిమివేత. మావోయిస్టుల ఏరివేత. అదిప్పుడు విశ్వరూపం దాల్చింది.కార్పొరేట్ శక్తుల కోసం సాగిస్తున్న ఆపరేషన్ కగార్‌ను ఆపాలని, శాంతిచర్చలకు తాము సిద్ధమని మావోయిస్టులు ఇప్పటికే ప్రకటించారు. ఆ శాంతి కోసం దేశ మేధావివర్గం కూడా గళం విప్పుతున్నది. తాజాగా బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటనతో రాజకీయవర్గాల్లోనూ కదలిక వచ్చింది. అయినప్పటికీ కేంద్రం మాత్రం శాంతిచర్చల ఊసే ఎత్తడం లేదు. ఈ నేపథ్యంలోనే దండకారణ్యంలో శాంతి కోసం ఇప్పుడు పౌర సమాజం కూడా డిమాండ్ చేయాలి. ఎందుకంటే ఆదివాసీల విస్థాపన తర్వాత.. మావోయిస్టులను ఏరివేశాక జరగబోయేది ప్రకృతి వినాశనమే. దండకారణ్యాన్ని ఛిద్రం చేయడమే. పోయేది అడవే కదా? అడవిబిడ్డలే కదా? అని అనుకుంటే అంతకంటే పొరపాటు మరొకటి ఉండదు. భారతదేశంలో ఎక్కడా లేని జీవ వైవిధ్యానికి ఆలవాలం దండకారణ్యం. అనేక నదుల జన్మస్థానం. విస్తారమైన వర్షపాతానికి మూలధారం.భూగర్భజలాల పెంపులోనూ ఈ పర్వతశ్రేణులే కీలకం. లక్షల ఏండ్ల పర్యావరణ సమతుల్యతకు కేంద్రం. మరి ఖనిజ వనరుల కోసం అడవిని నరికేసి, పర్వతాలను పిప్పిచేశాక మిగిలేదంతా క్షామం. అంతేనా మైనింగ్ వ్యర్థాలతో నీరు, గాలి కాలుష్యం. వెరసి అడవంచు గ్రామాల్లో మానవ మనుగడే ఒక ప్రశ్నార్థకం. ఇదేమీ ఊహాజనితం కాదు. అమెజాన్ అడవిని నాశనం చేసుకొని నేడు తీవ్ర కరువు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న బ్రెజిల్ దేశం ఓ సజీవ సాక్ష్యం. కరువు కాటకాలతో అల్లాడుతున్న ఆఫ్రికా ఖండంలో ఒక్కొక్క దేశం చరిత్ర చెప్తున్న సత్యం. మన దేశ నడిబొడ్డులో ఆ వినాశనం ఇప్పటికే మొదలైంది. అది క్రమంగా విశ్వరూపం దాల్చుతున్నది. అందుకే ఇప్పుడు శాంతికోసమే కాదు, భవిష్యత్తు తరాల భద్రత కోసమూ గళం విప్పాలి. కదం కదపాలి. అడవిని, ఆ అడవిని వెన్నంటి కాపాడుతున్న అడవి బిడ్డల పోరాటానికి బాసటగా నిలవాలి. అది అత్యావశ్యం. మరీ ముఖ్యంగా తెలంగాణ కర్తవ్యం. ఎందుకంటే రాష్ట్ర వరదాయినిగా నిలిచే గోదావరి జలాలకు ప్రాణాధారం. ప్రాణహిత జన్మస్థానం ఆ దండకారణ్యమే.

# ఉగ్రవాదం.. కలసికట్టుగా ఉంటేనే అంతం



కశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడిని యావత్ ప్రపంచంలోని పౌరులందరూ ఖండించారు. ఆ దాడిలో మరణించిన అమాయక ప్రజలకు అశ్రు నివాళులర్పించారు. అలా చేయని వారిని మనం మనుషులుగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదు. ఈ ఉగ్రదాడిని దేశ సార్వభౌమత్వం మీద జరిగిన దాడిగా మనం పరిగణించాల్సిన అవసరం ఉన్నది.ఈ దాడులకు ప్రత్యక్షంగా, లేదా పరోక్షంగా కారకులైన ప్రతీ వ్యక్తిని కఠినంగా శిక్షించాలి.శవాలపై పేలాలు ఏరుకునే వ్యక్తులు ప్రతీ చోట ఉంటారు. అట్లాగే ఈ ఉగ్రదాడి నుంచి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్న కొందరు దురాశావాదులు ఒక మతం, మరో మతంపై జరిపిన దాడిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి ఈ దురాశావాదులే ఉగ్రవాదుల పన్నాగంలో చిక్కినట్టుగా అర్థమవుతున్నది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రుల గృహ నిర్బంధం నుంచి నెలల తరబడి ఇంటర్నెట్ సౌకర్యాన్ని నిలిపివేసేదాకా భారత ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల కశ్మీర్ నిస్తేజంగా మారింది. ఈ క్రమంలో మొన్న జరిగిన ఎన్నికల తర్వాత కశ్మీర్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నది. కశ్మీరీల జీవనాధారమైన పర్యాటకరంగం ఇప్పుడిప్పుడే ఆశాజనకంగా మారుతున్నది. ఈ సమయంలో ఉగ్రవాదులు దాడులు చేయడం, ఆ దాడుల్లో పదుల సంఖ్యల్లో ప్రాణాలు పోవడం అత్యంత ఖండనీయం. దీంతో కశ్మీర్ మళ్లీ అగాధంలోకి వెళ్లిపోతుందనడంలో సందేహం లేదు.దాడులు జరిపిన ఉగ్రవాదులు మతం అడిగి మరీ కాల్పులు జరిపారని కొందరు చెప్తున్నారు. దేశంలో మతపరమైన అలజడి సృష్టించి, భారతీయ సమాజాన్ని విచ్ఛిన్నం చేయాలన్నదే ఉగ్రవాదుల పన్నాగం. ఈ కుటిల పన్నాగాన్ని పసిగట్టని కొందరు మేధావులు దేశం మీద దాడి జరిగిందనే విషయాన్ని పలుచన చేస్తున్నారు. కేవలం హిందువులపై జరిగిన దాడులుగానే ప్రచారం చేస్తున్నారు. కానీ, తను తప్పించుకునే అవకాశం ఉన్నప్పటికీ హిందూ బంధువులను కాపాడాలనే ఉద్దేశంతో సయ్యద్ ఆదిల్ హుస్సేన్‌షా అనే ఒక ముస్లిం యువకుడు ఉగ్రవాదిని నిలువరించాడు. ఈ క్రమంలో తను ప్రాణాలను కోల్పోయాడు. కానీ, కొందరు మేధావులు సయ్యద్ దేశభక్తిని, త్యాగాన్ని గుర్తించకపోవడం శోచనీయం. ఈ ఉగ్ర దాడిలో గాయపడిన హిందూ పర్యాటకులను కశ్మీర్ ముస్లింలు తమ భుజాలపై మోసుకెళ్లి కాపాడారు. వారి మానవత్వమూ ఈ మేధావులకు కనిపించడం లేదు.మన దేశంతో సంబంధం లేని ఉగ్రవాది, మతం అడిగి మరీ చంపాడని ఆక్రోశిస్తున్న మేధావులకు మన దేశ పౌరుడు, రైల్వే కానిస్టేబుల్ అయిన చేతన్ సింగ్ ముంబై రైలులో కలియతిరుగుతూ అమాయకులైన తోటి దేశ పౌరులు, ముస్లిం ప్రయాణికులను ఒక్కొక్కరిని కాల్చిచంపిన సంఘటన గుర్తుండే ఉంటుంది. మళ్లీ నేను గుర్తుచేయాల్సిన అవసరం లేదనుకుంటాను. 'జై శ్రీరాం' అనలేదని కొట్టిచంపిన ఉగ్రవాదులు, 'కలిమా' చదువలేదని కాల్చిచంపిన ఉగ్రవాదులు ఒకే రాక్షస సంతతికి చెందినవారుగా మనం గమనించాలి. మతోన్మాదం, మత ఉగ్రవాదంగా మారితే ఎంత ప్రమాదమో%ొ% తక్కువ కులానికి చెందిన వ్యక్తి గుర్రం ఎక్కినాడని, బుల్లెట్ బండి నడుపుతున్నాడని దాడులు చేస్తూ ప్రాణాలు తీసే కుల ఉగ్రవాదం కూడా దేశ సమగ్రతకు ప్రమాదకరం అన్న విషయాన్ని మనం గుర్తెరగాలి. మత, కుల ఉగ్రవాదులను నేలమట్టం చేసేందుకు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అయితే 2019 ఫిబ్రవరి 14వ తేదీన వందల కిలోల ఆర్డీఎక్స్‌తో దేశంలోకి చొరబడి 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లను చంపినవారిని ఇంతవరకు శిక్షించలేదు. అందుకే ఉగ్రదాడులు జరుగుతున్నాయి. వీళ్లేం చేయలేరనే ధైర్యంతో ఉగ్రవాదులు విర్రవీగిపోతున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఒక సభలో.. 'కేంద్ర ప్రభుత్వ మిలిటరీ అధీనంలో ఉండే సరిహద్దులు దాటుకొని పేలుడు పదార్థాలు, ఆయుధాలు దేశంలోకి ఎట్లా వస్తున్నాయి? ఉగ్రవాదులు దేశంలోకి ఎట్లా చొరబడుతున్నారు? ఉగ్రవాదుల సంభాషణలు, ఇమెయిల్స్‌ను పసిగట్టడంలో టెలి కమ్యూనికేషన్ శాఖ ఎందుకు విఫలమవుతున్నది? ఇది కేంద్ర నిఘా సంస్థల వైఫల్యం కాదా? ప్రధానమంత్రి వైఫల్యం కాదా?' అని ప్రశ్నించారు. ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో ఇప్పుడు వైరల్ అవుతుండటం గమనార్హం.ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఒక సభలో.. 'కేంద్ర ప్రభుత్వ మిలిటరీ అధీనంలో ఉండే సరిహద్దులు దాటుకొని పేలుడు పదార్థాలు, ఆయుధాలు దేశంలోకి ఎట్లా వస్తున్నాయి? ఉగ్రవాదులు దేశంలోకి ఎట్లా చొరబడుతున్నారు? ఉగ్రవాదుల సంభాషణలు, ఇమెయిల్స్‌ను పసిగట్టడంలో టెలి కమ్యూనికేషన్ శాఖ ఎందుకు విఫలమవుతున్నది? ఇది కేంద్ర నిఘా సంస్థల వైఫల్యం కాదా? ప్రధానమంత్రి వైఫల్యం కాదా?' అని ప్రశ్నించారు. ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో ఇప్పుడు వైరల్ అవుతుండటం గమనార్హం. ఈ ప్రశ్నలన్నింటికి సమాధానాలు ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ చెప్పాలని దేశ ప్రజలు కోరుతున్నారు. పెద్ద నోట్లు రద్దుచేస్తే ఉగ్రవాదం నశించిపోతుందన్నారు, దొంగ నోట్లు ముద్రించలేక తీవ్రవాదులు అడుక్కుతింటారని భ్రమలు కల్పించారు. 370 ఆర్టికల్ రద్దు చేస్తే ఉగ్రవాదులు ఆకలితో అలమటించి ఆత్మహత్యలు చేసుకుంటారని, కశ్మీర్‌లో శాంతి నెలకొంటుందన్నారు. అంతేకాదు, ఇక మనం కూడా కశ్మీర్‌లో భూములు కొనుక్కోవచ్చని గోదీ మీడియా చేసిన ప్రచారాలను నమ్మినవారిలో నేనూ ఒకడిని.అగ్నిపథ్ స్కీం పేరిట భద్రతాదళాల కుదింపు, పర్యాటకులకు భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వ నిఘా వర్గాలు వైఫల్యం చెందడం వల్లనే ఈ ఉగ్రదాడి జరిగిందనేది జగమెరిగిన సత్యం. కానీ, ఈ విషయాన్ని పక్కదారి పట్టించేందుకు కొందరు మేధావులు, గోదీ మీడియా మతం రంగు పులుపుతున్నది. బీజేపీయేతర ప్రభుత్వాలేవీ దేశాన్ని కాపాడలేవని, హిందూ మతాన్ని రక్షించేది ఒక బీజేపీనే అని, హిందువులకు రక్షకుడు మోదీ మాత్రమేనని బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ ప్రచారం చేస్తున్నది. కానీ, బీజేపీ నేతృత్వంలో వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడే కాందహార్ హైజాక్ జరిగింది. కార్గిల్ చొరబాటు జరిగింది. అమర్‌నాథ్ యాత్రికులపై, అక్షరధాం మందిరంపై దాడులు జరిగాయి. వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడే పార్లమెంటు మీద దాడులు జరిగాయి. అంతెందుకు, మన మోదీ ప్రధాని అయ్యాకనే పఠాన్‌కోట్, యూరి సైసిక్టర్, పుల్వామా దాడులు జరిగాయి. కానీ, వీటిగురించి ఈ వాట్సాప్ యూనివర్సిటీ ఏ చర్చ చేయదు. బీజేపీయేతర ప్రభుత్వాల చేతకానితనం వల్లనే ఉగ్రదాడులు జరిగాయని చెప్తున్న వాట్సప్ యూనివర్సిటీ, గోదీ మీడియా%ొ% మరి ధర్మ రక్షకుడైన మోదీ పాలనలో ఉగ్రవాదులు ఎందుకు యథేచ్ఛగా దాడులు చేయగలుగుతున్నారో చెప్పకపోవడం కడు శోచనీయం.మతోన్మాదం, మత ఉగ్రవాదంగా మారితే ఎంత ప్రమాదమో%ొ% తక్కువ కులానికి చెందిన వ్యక్తి గుర్రం ఎక్కినాడని, బుల్లెట్ బండి నడుపుతున్నాడని దాడులు చేస్తూ ప్రాణాలు తీసే కుల ఉగ్రవాదం కూడా దేశ సమగ్రతకు ప్రమాదకరం అన్న విషయాన్ని మనం గుర్తెరగాలి. మత, కుల ఉగ్రవాదులను నేలమట్టం చేసేందుకు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.దేశంలో ఒక నేరం జరిగినప్పుడు, ఆ నేరం వల్ల ఎవరు లబ్ధి పొందారనే విషయాన్ని శోధించి వారిని కూడా ఆ నేరంలో భాగం చేయాలి. చట్టం ప్రకారం ఆ ప్రక్రియ అనివార్యం. ఉగ్రదాడుల వల్ల కశ్మీరీలకు కాని, భారత ముస్లిం సమాజానికి కాని జరిగే లాభం ఏమీ లేదు. కశ్మీర్‌ను ఒక సజీవ సమస్యగా ఉంచితే పాకిస్థాన్ రాజకీయ నాయకులకు ఓట్లు పడుతాయి. రాజకీయ లబ్ధి చేకూరుతుంది. భారతీయ సమాజం మతం పేరిట విచ్ఛిన్నమైతే వారికి సంతోషం కలుగుతుంది. ఇలాంటి దుశ్చర్యల వల్ల, మతపరమైన విభజనల వల్ల ఎవరికి లాభం చేకూరుతుందో ఇకనైనా ప్రజలు గమనించాలి. ఉగ్రవాదుల దాడుల్లో 26 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని యావత్ దేశం శోకసంద్రంలో మునిగితే, బీహార్ ఎన్నికలే ప్రధానం అనుకొని ప్రచారం చేసిన ప్రధాని మోదీని ఏమనాలో కూడా ప్రజలే నిర్ణయించాలి.భారత జాతిపిత మహాత్మాగాంధీని చంపిన హంతకుడు నాథూరాం గాడ్సే మొదటి తీవ్రవాది. ఆయన బ్రాహ్మణుడు అయినంత మాత్రాన బ్రాహ్మణ సమాజం మొత్తాన్ని తీవ్రవాదులు అనలేం కదా? ఇందిరా గాంధీని సిక్కు తీవ్రవాదులు హత్యచేసినంత మాత్రాన సిక్కులందరినీ ఖలిస్థానీలు అనలేం కదా? రాజీవ్ గాంధీని తమిళ ఈలం తీవ్రవాదులు చంపినంత మాత్రాన తమిళులందరి మీద ఉగ్రవాద ముద్ర వేయలేం కదా? మణిపూర్‌లో క్రైస్తవులను చంపిన తీవ్రవాదులు హిందువులైనంత మాత్రాన హిందువులందరు ఉగ్రవాదులనడం ఎంత తప్పో, దాయాది దేశ ఉగ్రవాదులు చేసిన దుశ్చర్యలను మొత్తం ముస్లిం సమాజానికి అంటకట్టడం కూడా అంతే తప్పు. అందుకే, విదేశీ ఉగ్రవాదులు చేస్తున్న దుశ్చర్యలకు మన భారతదేశ ముస్లింలను బాధ్యులను చేయడం నిజంగా సిగ్గుచేటు. భారత సమాజం మొత్తం కలిసికట్టుగా ఉండి ఐకమత్యాన్ని ప్రదర్శించాలి. అప్పుడే దాయాది దేశ కుట్రలను తిప్పికొట్టగలుగుతాం. అంతేకానీ, హిందూ-ముస్లింలు విడిపోతే ఉగ్రమూకల పన్నాగం ఫలించినట్టే, వారు విజయం సాధించినట్టే. ఈ నిజాన్ని మనమింకా తెలుసుకోపోతే మన దేశాన్ని ఏ అల్లా కాపాడలేడు, ఏ ఏసూ కాపాడలేడు, ఏ రాముడూ కాపాడలేడు.

# సుమతీ శతకంలో చేరని పద్యాలు

**సుమతీశతకం యొక్క తాళపత్ర ప్రతులలో ఉన్న, ముద్రిత సంచికల్లో లేకపోయిన పద్యాలను భట్టు వెంకటరావు ఎంపిక చేసి భావవివరణతో అందించారు. ఈ పద్యాలు 1811లో కరుటూరి అచ్చన రాసిన తాళపత్ర ప్రతిలో లభించాయి, వాటిలో కొన్నింటి చివరి పాదాలు మాత్రమే నష్టపోయినవిగా ఉన్నాయి.ఇప్పుడు మనకి దొరికే 'సుమతీశతకం' పుస్తకం లోని 100 లేక 107 పద్యాలను పంతొమ్మిదవ శతాబ్దం పూర్వార్థంలో నాటి పండితులు తాళపత్రాలలో దొరికిన 150 పైచిలుకు పద్యాలలోంచి ఏరి ఒకచోట కూర్చారు. ఇందులో చేరని పద్యాలు కొన్ని ఇప్పటికీ ఆ తాళపత్ర గ్రంథాలలోనే ఉండిపోయాయి. చెన్నైలోని 'ప్రభుత్వ ప్రాచ్య లిఖిత భాండాగారం'లో 'సుమతీశతకం' పూర్వ ప్రతులు మూడు ఉన్నాయి. వాటిల్లో ఒకటి తాళపత్ర ప్రతి. మిగతావి రెండు రాత ప్రతులు. ఈ రెండు రాతప్రతులు సిపి బ్రౌన్ తయారు చేయించినవి. ఇందులోని ఒక ప్రతిలో 'సుమతీశతకం' పద్యాలకు బ్రౌను ఆంగ్లానువాదం కూడా ఉంది. రెండవది 'సుమతీశతకం' పద్యాల పద సూచి.**

**ప్రమోదూత నామ సంవత్సరం, ఫాల్గుణమాసం, బహుళ పంచమీ శుక్రవారం వరకు కరుటూరి అచ్చన రాయడం పూర్తి చేసిన తాళపత్ర ప్రతిలో 115 పద్యాలు ఉన్నాయి (ప్రమోదూత సంవత్సరాలు మనకు 1990%-91, 1930-31, 1870-71, 1810-11, 1750-%51... ఇలా వచ్చాయి. వాటిల్లో ఫాల్గుణమాసం, బహుళ పంచమి శుక్రవారానికి 1811 ఫిబ్రవరి 15వ తేదీ సరిపోతుంది). బ్రౌను తయారు చేయించిన 'సుమతీశతకం' రాత ప్రతికి ఆధారమైన మూల ప్రతి ఏదో తెలియదు. బ్రౌను 'సుమతీశతకం' రాత ప్రతిలో 150 పద్యాలు ఉన్నాయి. ఈ రెండు ప్రతులలోని పద్యాలను పోల్చి చూసుకుంటే బ్రౌను రాతప్రతిలో లేని పద్యాలు కొన్ని అచ్చన రాసిన తాళపత్ర ప్రతిలో ఉన్నాయి. అలాగే అచ్చన తాళపత్ర ప్రతిలో లేని పద్యాలు కొన్ని బ్రౌను రాతప్రతిలో ఉన్నాయి. అయితే, ప్రస్తుతానికి బ్రౌను తయారు చేయించిన 'సుమతీ శతకం' రాత ప్రతిలో లేకుండా, కరుటూరి అచ్చన 1811 ఫిబ్రవరిలో రాసిన తాళపత్ర ప్రతిలో ఉన్న పద్యాలను ఎంచి చూపించడం ముఖ్యమని నాకు అనిపించింది. కారణం%-% ఆ పద్యాలు ఇప్పటి దాకా ఆ తాళపత్ర ప్రతిలోనే ఉండిపోయాయి. ఆ పద్యాల్లో కూడా కొన్ని పద్యాలు పరిష్కరణకు వీలుకాకుండా ఉన్నాయి. కారణం ఏమిటంటే, తాళపత్ర ప్రతిలో రెండు పత్రాలు పద్యం అంతమయ్యే వైపు మూలల్లో పురుగుపట్టి, పద్యంలో చివరి పాదం మూడు వంతులు కనపడకుండా అయిపోయాయి. అలా కొన్ని పద్యాలు పోగా, పూర్తిగా కొత్తవైన పది పద్యాలను స్వల్ప భావ వివరణతో ఇక్కడ ఇస్తున్నాను. ప్రతి పద్యం నాల్గవపాదం చివరన బ్రాకెట్లలో ఉన్నది తాళపత్ర ప్రతిలోని పద్య సంఖ్య.**

**కం. భూమీశు చిత్త మెరుగక ప్రేమముతో మనవి జెప్ప బెడగుట లెల్లం పాముకు వాకట్టెరుగక సాముగ చెయిచాచినట్టి చందము సుమతీ! (104) 'వాకట్టు' అంటే పాము విషానికి విరుగుడైన 'వాకట్టువేరు'. రాజు సంతోష చిత్తుడై ఉన్నాడో లేడో గ్రహించకుండా ఉల్లాస పరిచే సంగతులు చెబుతూ మధ్యలో తన కోరికను వెళ్ళబుచ్చడం ఎలాంటిదంటే%-% ఆ వాకట్టువేరు దగ్గర లేకుండా పాము ముందు సాహసంతో చేయి చాచడం వంటిది, అని భావం.**

**కం. తప్పునకు తగిన దండన యప్పుడు శాయంగవలయు నవనీశుకున్ నిప్పునను చీర జుట్టిన యాపగిదిని శాయవలయు నారను సుమతీ! (112) కట్టుకున్న చీరకు నిప్పు అంటుకుంటే ఆర్పడానికి ఎంత తొందరగా పూనుకుంటామో, అంతే తొందరను తప్పు చేసిన వ్యక్తిని దండించడంలోనూ చూపించాలి అని భావం.**

**కం. నగజాతకు హరుమేనను సగబాలిప్పించె మరుడుబీ చచ్చిన పిదపన్ పగసాధింపని మనుజుడు మగవాడా మగువగాక మహిలో సుమతీ! (105) శివపార్వతులకు జన్మించిన పుత్రుడి వలనే తారకాసురుడి బాధ తొలగుతుందని తెలిసిన ఇంద్రుడు, మన్మథుడిని శివపార్వతుల వద్దకు పంపాడు. కఠోర తపస్సులో ఉన్న శివుడు మూడవకన్ను తెరిస్తే మన్మథుడు భస్మం అయ్యాడు. చివరకు పార్వతి అభ్యర్థనతో మన్మథుడు అనంగుడవగా, పార్వతి శివుడిని చేరింది. వారి పుత్రుడు కుమారస్వామి తారకా సురుడి బాధను తొలగించాడు. ఈ కథ ఆధారంగా%-% మన్మథుడు మరణించి అనంగుడై నప్పటికీ పార్వతిని శివుడిలో సగ భాగం చేసి తన పగ తీర్చుకున్నాడు కదా! అని ఈ పద్యం చమత్కరిస్తుంది. మరణించినప్పటికీ పగసాధించడమే పురుష లక్షణం అని ఇందులో భావం.**

**కం. అరమాడజీతమైనను ధరణీశుడు తగవరైన దగ్గిరవచ్చున్ సురరాజ్యమిచ్చె నేనియు తరమెరుగని రాజు కొల్వు తగదుర సుమతీ! (107) 'తగవరి' అంటే రాజ్యపాలనలో తగినంత సమర్థత కనబరిచేవాడు అని అర్థం. 'దగ్గిరవచ్చున్' అనగా సమీపించవచ్చు, ఆ రాజు కొలువులో చేరవచ్చు అనే అర్థంలో ఉపయోగించబడింది. జీతం అత్యల్పమైనప్పటికీ సమర్థుడైన ప్రభువు కొలువులో పనిచేయవచ్చు. కానీ తన అధీనంలోని ఒక రాజ్యానికి రాజును చేస్తాను అన్నప్పటికీ, 'తరమెరుగని' రాజు %-% సమర్థత లేని రాజు కొలువులో ఉద్యోగం పనికి రాదు అని భావం.**

**కం. యెడ్డెడు సతివలపెరుగని జడ్డలబడి తిరుగువాడు జాణుండగునా యడ్డముదిడ్డము దిరిగితె తెడ్డెరుగునె పాలతీపి తెలియర సుమతీ! (106) రాత సరిగా లేక చదవడానికి కష్టంగా ఉన్న పద్యాలు పది వరకూ ఈ తాళపత్ర ప్రతిలో ఉన్నాయి. అటువంటి పద్యాలలో ఇది ఒకటి. రాతలో మూడవ పాదంలో అక్షరాలు 'యడ్డముడిగటము దిరిగితె' అని ఉన్నాయి. పద్యం భావానికి సరిపోయేట్లుగా మూడో పాదం సవరించి రాయబడింది. సరసత తెలియని వ్యక్తులతో చేసే స్నేహం వలన ఇంట్లోని భార్య పిల్లలకు కష్టమే కలుగుతుంది తప్ప ప్రయోజనం ఉండదని చెప్పడం ఇందులో భావం.**

**కం. చెపలత లాభము చెరుచును నెపమున పగవారి గూడి నేరము లెంచున్ అపవాదించును నమ్మిక కపటాత్మునితోడి పొందు కాదుర సుమతీ! (91) సుమతీశతకంలోని పద్యాల ముద్ర పూర్తిగా ఉన్న పద్యాలలో ఇది ఒకటి. మూడవ పాదంలో 'ఆపలాచించ్చును నంమ్మిక' అని రాతలో అక్షరాలను బట్టి 'నమ్మకం అతిగా వాదించేలా చేస్తుంది' అన్న భావం గ్రహించి, దానికి దగ్గరగా సరిచేయబడింది.**

**కం. పగవాడు తనకు జిక్కిన పగచంపుట మేలు చేసి పంపుట ధరలో పగవానికదియె చంపుట తగువానికి అదియె నీతి తథ్యము సుమతీ! (52) శత్రువు నిస్సహాయుడై చిక్కిన తరువాత కూడా అతడిని పగవానిగా చూడడం మానవత్వంతో కూడుకున్న పని కాదని, కరుణించి వదిలి వేయడమే సరైనది అని ఇందులో భావం.**

**కం. కుటిలాత్ముని నొనగూడకు పటువై సభలోన వెడల బల్కకు మతి దు ర్ఘటమగు కార్యము శాయకు నిటలాక్షుని మీద భక్తి నిల్పుము సుమతీ! (57) కుటిలస్వభావుడైన వ్యక్తితో స్నేహం చేయడం, సభలో అందరి ఎదుట అవసరాన్ని మించిన గొప్పదనపు మాటలను మాట్లాడడం, నలుగురికి హాని చేసే పనులను చేయడం వంటివి తగని పనులని, నిటలాక్షుడైన శివుడిని నిరతం ధ్యానించడం శ్రేయస్సును కలుగజేస్తుందని చెబుతుంది పై పద్యం.**

**కం. కనరానిది పరతత్వము వినరానిది గురువు నింద, వినికనియైనన్ అనరానిది పరుషత్వము మనరాదవివేకి తోడ మతముర సుమతీ! (73) మనిషి చూపు దైవత్వానికి సంబంధించిన సంగతులను చూడలేదు. అలాగే సత్పురుషుడు గురువును చేసే నిందను వినలేడు. ఒకరిని గురించి చెడుగా విన్నప్పటికీ, చూసినప్పటికీ కూడా పరుషంగా మాట్లాడకూడదు. అలాగే, అవివేకితో స్నేహం ఎక్కువ కాలం కొనసాగించకూడదు అని భావం.**

**కం. తెరవున యేనుగు పోదగని మొరయించుకు వెర్రిగండు మొరగిన భంగిన్ దొర నల్పుడెరుగ కాడిన సరిసేయగ వలదు వాని సహజము సుమతీ! (74) ఏనుగు దారిలో నడుస్తున్నప్పుడు అల్ప జంతువులు భయంతోనూ, ఆశ్చర్యంతోనూ అనవసరమైన ఆర్భాటం చేసి అభాసుపాలైనట్లుగా, అల్పుడైన వ్యక్తి విజ్ఞత కోల్పోయి మాటాడే మాటలను గురించి ఉత్తముడైన వ్యక్తి పట్టించుకోనవసరం లేదని, ఒకవేళ సరిచేసే ప్రయత్నం చేస్తే, ఆ ప్రయత్నం వలన కూడా ప్రయోజనం ఉండదని భావం.**

# తలపండు పలుగ



నిన్నటి రోజు హైవేకి కిలోమీటర్ దూరంలో ఉన్న. నీరు లేక ఎండిన మా వరి చేను కోసి పశువులకు మేత వేద్దామని సైకిల్ తీసుకొని బయల్దేరిన. కొద్ది దూరం పోయినంక దారంతా ఎర్ర మందారం కలిపి కల్లాపి జల్లినట్టు ఉంది తారు రోడ్డు. కాస్త దూరంలో నడి రోడ్డు మీద నడి వయస్కుడు ఒకరు, వచ్చే పోయే బండ్లకు దారి చూపిస్తూ ఉసురుమంటూ ఏడుస్తున్నాడు. రోడ్డుకు అడ్డంగా పుచ్చకాయల బండి బోర్లాపడి పచ్చెలు పచ్చెలుగా పగిలి ఉన్నాయి. ఆ వ్యక్తి పగలని పుచ్చకాయలు చేతిలోకి తీసుకొని 'వీని తలపండు పలుగ, నా తల పలిగినా బాగుండు ఈ పుచ్చ పండు లెక్క..' అని మిగిలిన కాయలు తీసి నేలకేసి కొడుతున్నాడు. నాకర్థమైంది. నేను సాగు చేసేవాణ్ని. మద్దతు ధర రాక మండుటెండలో తనలో మంటను పగులుతున్న పుచ్చ నీళ్లతో కడుక్కుంటున్నాడు.మార్కెట్లో ఆరు రూపాయలకు ఒక కాయ. అదే బయట అరువై రూపాయలు. పండించిన కాయలకు ప్రతిఫలం ఇవ్వలేని చేతకాని ప్రభుత్వాలు ఉన్నంతవరకు ఇలా వ్యవసాయం చేసేవాడు నడిరోడ్డు మీద తలలు బాదుకొని చావాల్సిందేనా? కడుపునకు అన్నం పెట్టేవాడిని అన్నిరకాలుగా ఆదుకోండి. వాడు దేశ ప్రజల కడుపు నింపుతాడు. కోట్లు కూడబెట్టడానికి వ్యవసాయం ఎవడూ చేయడు. వాడో బుక్క తిని మిగిలింది పది మందికి పెట్టాలని కోరుకుంటాడు. అందులో వాని శ్రమకు తగ్గ ప్రతిఫలం లభిస్తే సంతోషిస్తాడు. అయినా ఎవుసం అంటే ప్రతిఫలం ఆశించని ఉద్యోగం. పిల్లలను సాకడం భూమిని సాగు చేయడం రెండూ ఒకటే.ఏ టైముకి ఏం జరుగుతుందో తెలియదు. అన్నీ బాగుండి పంటతో మార్కెట్లోకి అడుగుపెట్టిన తర్వాత, పండబెట్టి పంచనామా చేసి మళ్లీ జీవితంలో పొలంలో అడుగుపెట్టకుండా చేసే డాక్టర్లు ఎదురుచూస్తుంటారు. నా రాతలో ఈ కోత తప్పదని భరించి శవం మాదిరి లేచి నడ్సుకుంటూ ఇలా నడిరోడ్డు మీద వాని తలను పగలకొట్టుకుంటూ శవయాత్ర పయనాన్నీ మహాప్రస్థానం వరకు గొప్పగా తీసుకువెళ్లే ప్రభుత్వాలకు ఆశీర్వచనాలు ఇస్తూ కనుమరుగైపోతాడు 'వీని తలపండు పలుగ' అనుకుంటూ.

# ఎజెండా ఎప్పుడూ మారలేదు




అణచివేత చరిత్ర కావచ్చేమో కానీ, అభివృద్ధి చరిత్ర కారాదు, కానీయబోమన్నదే మొన్నటి ప్రజాసభలో తెలంగాణ సాధకుడు కేసీఆర్ నిండు గుండెతో పలికిన మాటల అంతరార్థం. పోరాడి గెలుచుకొని, బంగారంలా మలుచుకున్న తెలంగాణ పరిస్థితి మళ్లీ మన్నులబడ్డట్టవుతున్నదని చెప్పాలంటే ఆయన గొంతు గద్గదమైంది. తెలంగాణపై ఆయనకు ఉన్న ఈ ప్రేమే ఉద్యమ పార్టీ స్థాపనకు పురిగొల్పింది. అణచివేత చరిత్ర కావచ్చేమో కానీ, అభివృద్ధి చరిత్ర కారాదు, కానీయబోమన్నదే మొన్నటి ప్రజాసభలో తెలంగాణ సాధకుడు కేసీఆర్ నిండు గుండెతో పలికిన మాటల అంతరార్థం. పోరాడి గెలుచుకొని, బంగారంలా మలుచుకున్న తెలంగాణ పరిస్థితి మళ్లీ మన్నులబడ్డట్టవుతున్నదని చెప్పాలంటే ఆయన గొంతు గద్గదమైంది. తెలంగాణపై ఆయనకు ఉన్న ఈ ప్రేమే ఉద్యమ పార్టీ స్థాపనకు పురిగొల్పింది.ఆర్ఎస్ రజతోత్సవ సభలో మళ్లీ పాత కష్టాలనే కలబోసుకోవాల్సి రావడం బాధాకరమే అయినా, 'తెలంగాణ సమాజం అద్భుతంగా పురోగమించే వరకూ మనం పనిచేస్తూనే ఉండాలంటూ'%%% ఎల్కతుర్తి వేదిక సాక్షిగా ఆయన చేసిన మహా సంకల్పం, ఆ ప్రాంగణాన్ని గులాబీ వర్ణమయంగా మార్చిన లక్షలాది ప్రజానీకానికే కాదు, యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎనలేని భరోసానిచ్చింది. ఆనాడైనా, ఈనాడైనా ఉద్యమ జెండా, ఎజెండా ప్రజా సంక్షేమమేనని మరోసారి చాటిచెప్పింది.సాధారణంగా అధికార పార్టీ సమావేశాలకు, ఎన్నికల ముందు జరిగే సభలకు పెద్ద ఎత్తున జనం తరలిరావడమన్నది మనం గమనిస్తాం. కానీ, ఒక పార్టీ పాతికేండ్ల పండుగకు జన జాతర అనగలిగేలా ప్రజానీకం పోటెత్తడం ఓ అరుదైన సన్నివేశం. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు లక్షల సంఖ్యలో ప్రజలు తరలి రావడానికి ఆ పార్టీ మీద ప్రేమ ఒక్కటే కారణం కాదు, ఆ పార్టీ అధినేత మీద ఉన్న విశ్వాసం కూడా కారణమే. ఆయన సాగించిన పోరాటాలు, సాధించిన విజయాల మీద భరోసా. కష్టమంటే కడుపులో పెట్టుకొని చూసుకునే, ఉద్యమం అంటే ఉరికొచ్చే జెండా ఉన్నదన్న ధైర్యం. మళ్లీ మొదటికొచ్చిన తెలంగాణ విషయంలో కేసీఆర్ ఏం ఆలోచన చేస్తున్నడో తెలుసుకోవాలన్న కుతూహలం.ఇందులో ఒక్క నమ్మకమూ వమ్ము కాలేదు. వచ్చిన ఏ ఒక్కరి మనసూ చిన్నబుచ్చుకోలేదు. అప్పుడైనా ఇప్పుడైనా కేసీఆర్ తెలంగాణ కోసం ఆలోచిస్తడు, పాతికేండ్ల కిందటైనా ఈ రోజైనా ఉద్యమం అంటే బీఆర్ఎస్ పిడికిలి ఎత్తుతుందన్న విశ్వాసం ప్రతి ఒక్కరిలో కలిగించేలా సాగింది ఓరుగల్లులో పోరుబిడ్డ ప్రసంగం. అవును, అక్కడున్నది కేసీఆర్ మరి! చిమ్మ చీకట్లను ధిక్కరిస్తూ ధగ ధగా మెరుస్తున్నది ప్రజల గుండెల్లోని ఆ గులాబీ జెండా. ప్రతి జెండాకూ ఓ ఎజెండా ఉంటుంది. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలుంటాయి. ఆకాంక్షలూ, ఆశయాలూ సుస్పష్టంగా నిర్దేశితమవుతాయి. కచ్చితమైన లక్ష్యాలూ ఉంటాయి. వాటన్నింటికీ ఆకర్షితులైనవాళ్లు ఆ జెండా కింద చేరుతారు.తామంతా ఒక్కటన్న భావనతో సాగుతారు. ఎత్తుపల్లాలను ముందే ఊహించి తమను ముందుకు నడిపే ఒక్క దమ్మున్న తోడున్నా, ఆ జెండా సాక్షిగా అందరి ఆశలూ నెరవేరినట్టే. తెలంగాణ విషయంలో, ఆ ఒక్క మనిషి మన బక్క మనిషి కేసీఆర్ అయితే, ఆ దారి చూపింది రెపరెపలాడే గులాబీ జెండానే. బీఆర్ఎస్ జెండా విషయంలో ప్రాథమిక లక్ష్యం రాష్ట్ర సాధన అయితే, శాశ్వత లక్ష్యం మాత్రం ప్రజా సంక్షేమమే. వేరుపడి వెక్కిరింతలకు గురైన చరిత్ర తెలంగాణది కాకూడదని తొలి రోజు నుంచే పనిచేశారు కేసీఆర్. సాధించుకున్న తెలంగాణను పసిడి సిరుల సీమగా చేయాలని గోదావరికి మొక్కి కాళేశ్వరాన్ని భుజానికెత్తుకున్నారు. కరువు సీమ పాలమూరుకు పరిగెత్తే నీళ్లను పరిచయం చేశారు.విద్యుత్తు వెలుగులు 24 గంటలూ విరబూయించారు. ఐటీ ఎగుమతుల్లోనూ మేటిగా నిలిపారు. మొత్తానికి అభివృద్ధికి అడ్డాగా తెలంగాణను మలిచారు. కానీ, కాంగ్రెస్ గద్దెనెక్కాక తీరూ తెన్నూ లేని పాలనతో అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణను రాష్ట్రాల జాబితాలో పదిహేనో స్థానానికి పడిపోయేలా చేయటమన్నది మళ్లీ ఉమ్మడి రాష్ట్రం కాలం నాటి పరిస్థితులను పునరావృతం చేయడమే. అందుకే కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యి ఉండంగ ప్రజలు మంచినీళ్లకు గోస పడాల్సిన అవసరం ఎందుకొచ్చిందని గద్దించి అడిగారు కేసీఆర్.పొలం ఉన్న ప్రతి రైతూ ఆస్తి పరుణ్ని అని భావించిన రోజులను జ్ఞప్తికి తెచ్చారు. పదవులు తనకు లెక్క కాదనీ పదవీ త్యాగంతోనే తెలంగాణ ఉద్యమం మొదలైందని గుర్తుచేశారు. పోరాటం విషయంలో తన పంథా ఏమిటో చెప్పారు. గులాబీ జెండా పాతికేండ్ల పండుగ సాక్షిగా బీఆర్ఎస్ ప్రజా సంక్షేమానికి పునరంకితమవుతుందని ఢంకా బజాయించారు.పరాయి పాలనలో ప్రజలకు కష్టం వచ్చిన ప్రతిసారీ గులాబీ జెండా అండగా ఉన్నది. ఇప్పుడు కూడా పాలకులు తప్పు చేస్తే గాడిలో పెట్టే బాధ్యత తీసుకుంటున్నది. ఉద్యమం అన్నది జెండా ఊపిరిలోనే ఉన్నదని ఎల్కతుర్తి సభ మరోసారి రుజువు చేసింది. ఎందుకంటే ఈ గులాబీ వర్ణం రాజప్రాసాదాల పూదోటల నుంచి పుట్టింది కాదు, ఒక ప్రాంతపు ప్రజలు ఎదుర్కొన్న అవమానాలు, అన్యాయాలు, వివక్షల సాక్షిగా సంతరించుకున్నది!

# కరువు పాటల కాలం



'కంపతార సెట్లు// కొట్టి అమ్ముకొని కడుపు నింపుకునే// కాలమొచ్చినది సేతానం ఏడుందిరా// తెలంగాణ సేలన్నీ బీల్లాయెరా..' అనే పాటను ప్రజా కవి, ప్రజా గాయకుడు, వాగ్గేయకారుడు గోరటి వెంకన్న రాశారు. సేతానం ఏడుందిరా// తెలంగాణ సేలన్నీ బీల్లాయెరా..' అనే పాటను ప్రజా కవి, ప్రజా గాయకుడు, వాగ్గేయకారుడు గోరటి వెంకన్న రాశారు. తెలంగాణ రాష్ట్రం రాకమునుపు ఈ పాటను ప్రతీ నోట విన్నం. స్వరాష్ట్రం వచ్చినంక ఎక్కడా వినపడలే ఈ పాట. కానీ, తెలంగాణ ప్రజలు మళ్లీ ఈ పాట పాడుకునే రోజులొచ్చాయి.'పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల// నా తల్లి బందీ అయిపోతుందో కనిపించని కుట్రల..' ఉమ్మడి పాలనలో ఈ పాట ప్రజల్లోకి ఎంతమేర పోయిందో మనందరికెరుకే. కానీ, స్వరాష్ట్రం వచ్చినంక పల్లెలు పచ్చగా కళకళలాడినయి. ఇప్పుడు ఆ పల్లెలే మళ్లీ కన్నీరు పెడుతున్నయి. నా పల్లె తల్లి బందీ అయిపోయి యడాది నర్దమైతున్నది. ఎవరి చేతుల బందీ కాకుండా పల్లె కన్నీరు లేకుండా ఉన్న 'రోజులు, దశాబ్ది కాలం' నేడు బందీ అయిపోయింది.'అమ్మా తెలంగాణమా// ఆకలికేకలా గానమా// అమ్మ నీకు వందనాలమ్మా// కమ్మని ప్రేమ నీదమ్మా'.. ప్రజాకవి, ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దరన్న రాసి, పాడిన ఈ పాటను ప్రతి ఒక్కరూ విన్నారు. 'ఆకలికేకల గానాలున్నాయి, ఆపమని వందనాలు పెడుతున్న, మా మీద దయ చూప'మని కోరినందుకు ఉమ్మడి పాలకులు ఆయనపై కాల్పులు జరిపారు. కానీ, స్వరాష్ట్రం వచ్చినంక ఆ ఆకలికేకల గానాలు ఆగిపోయినయి.'పాలమూరులో కృష్ణమ్మ తల్లి// పాడుకున్నది ఆడుకున్నది// జూరాల వద్ద జూలలోగినది// శ్రీశైలం కొండలో శివతాండవం// సిందు లేసినది// కృష్ణమ్మ తల్లి తెలంగాణకు// కన్నీళ్లు తప్ప నీళ్లివ్వలేదు// గోదారమ్మ తెలంగాణను గోడ్రాలు చేసి పోయిందమ్మా..' అంటూ తెలంగాణ సెలకలల్లో పంటకు గోదావరి నీళ్లివ్వలేదని, తెలంగాణలో పంటలు పండటం లేదని పాటల ద్వారా గద్దరన్న ధ్వజమెత్తారు. 'కృష్ణమ్మ తల్లి తెలంగాణకు// కన్నీళ్లు తప్ప నీళ్లివ్వలేదు' అంటూ కృష్ణా నది నీళ్లు గంటెడు కూడా తెలంగాణ పంటలకు పారుతలేవని ఆంధ్రా వలస పాంలకుల పాలనను పాట రూపంలో నిరసించారు. తెలుగుగంగ పేరిట నాడు ఎన్టీ రామారావు తమిళనాడుకు నీళ్లిచ్చారే కానీ, తెలంగాణకు నీళ్లు ఇవ్వలేదని ఆంధ్రా పెత్తందారులను పాట ద్వారా ప్రశ్నించారు. తెలంగాణకు నీళ్లు ఇవ్వకపోగా.. రాజోలిబండ తూముల వద్ద పాలమూరుకు, కర్నూలుకు కత్తులు కట్టి కొట్లాట పెట్టింద్రు. తెలంగాణ వచ్చేవరకు పాలమూరు పొలాలు పాడుబడ్డ బీల్లేనన్నది మనందరికీ ఎరుకే.పాలమూరులో పంట పండని పొలాలను చూసి, వలస బతుకులను చూసి, కరువు నేల కాలాన్ని చూసి.. 'నేనెట్లా బ్రతుకుదు కొడకా//కరువైన పాలమూరులోనా//కూలో నాలో చేసి కూడు గడుపుదమంటే//పని లేక పల్లెల్లో పాడుబడ్డ దాన్నైతి..' అని నేను కూడా నా కలానికి పనిచెప్పాను. కొడుకును తలుసుకుంటూ, తన బతుకును గుర్తుచేసుకుంటూ దుఃఖంతో చేతగాని తల్లి పడే ఆవేదన ఈ పాటలో కనబడుతుంది.'చేతనైత లేదు ఓ కొడకా//ఇంట్ల శంభు నీళ్లు లేవు నా కొడకా// దూరంగా ఉన్న నీళ్లు తెచ్చుకోవడానికి నాకూ చేతనైత లేదు గొంతారి పోతుంది నేను సస్తనో బతుకుతనో రా కొడకా..' అంటుంది వలసపోయిన కొడుకును తలుసుకుంటూ ఆ తల్లి.

**1998/99 మధ్యలో రాసుకున్న పాటలు.**

'తెలంగాణ తెలంగాణ తెలంగాణమా// మా బాధలల్ల తెల్లారే రోజు ఏదమ్మాతిననీకే తిండి లేక తాగనీకే కన్నీరు లేక//తిండి నీరు రెండు లేక తిప్పలెన్నో పడుతున్న,బాధలతో తల్లాడిలే పల్లె చూడమ్మా//తల్లి తెలంగాణమా..' తెలంగాణ ప్రజల బాధలు ఏ రోజు తీరుతాయోనని, ఆ రోజు ఎప్పుడు వస్తుందోనని ఎదురుచూసిన రోజులవి.'ఓ.. వానమ్మ ఆకాశం పైన ఆగవా//నీకోసం మేము చూస్తున్నాం// పైనుంచి పడవమ్మ ప్రాణాలు ఏమి పోవు గాని// పైరు కన్నా ప్రాణం పోయి వానమ్మ //మా ప్రాణాలన్నా నిలపరాదే వానమ్మ//చెరువు కుంటలెండిపాయే// బాయి గుంతలు బంగా మాయే// చినుకు లేక నేల చిన్నపాయే వానమ్మ // పశులు పక్షులు గొంతులెండి గోస పడుతున్నాయి వానమ్మ..' అని నేను కూడా రాశాను.గోరటి వెంకన్న నోటి వెంట జాలువారిన నీటి పాటలు ఎన్నో. 'వాగు ఎండి పాయరో// పెద్దవాగు తాడి పేగు ఎండిపాయరో// గోదారి గోదారి ఓహెూ పారేటి గోదారి// చుట్టూ నీళ్లు ఉన్న చుక్క దొరకని ఎడారి మా భూమి// తెలంగాణ భూమి..' అని గోరటి వెంకన్న రాశారు.


'తలాపున పారుతుంది గోదారి//
నీ సెను నీ సెలుక ఎడారి//
రైతన్న నీ బతుకు అమాస//
ఎండబెట్టి చూస్తుంద్రు తమాషా..'

తెలంగాణ రాష్ట్రం రాకముందు ఇలాంటి ఎన్నో పాటలను ప్రజాకవులు రాశారు.

'వానమ్మ వానమ్మ వానమ్మ//
ఒక్కసారన్న వచ్చి పోవే వానమ్మ//
చెరువుల నీళ్లు లేవు// సేలల్లో నీళ్లు లేవు
నిన్ను నమ్మిన రైతు// కళ్లల్లో నీళ్లు లేవు..'

అంటూ ప్రజాకవి, ప్రజా వాగ్గేయకారుడు జయరాజన్న రాశారు. 'తెలంగాణలో రైతుల కండ్లల్లో నీళ్లు లేవు.. ఏడ్సి ఏడ్సి మనిషి ఒంట్లో కూడా నీళ్లు ఆరిపాయే. వానమ్మ ఒక్కసారి వచ్చిపోవమ్మా. తెలంగాణలో జీవనదులు ఎన్ని ఉన్నా చెరువులు ఎండిపోయి, జీవమున్న సెలకలు జీవం లేని సెలకలు అయినాయి' అని వరుణ దేవుడిని వేడుకున్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఇలా ఎందరో ప్రజా కవులు ఎన్నెన్నో పాటలు రాశారు. తెలంగాణ కరువుకు బాణీలు కట్టారు. కానీ, తెలంగాణ స్వప్నం సాకారమయ్యాక పదేండ్లలో కరువు పరార్ అయ్యింది. ఒక్కటంటే ఒక్క పాట కూడా వినిపించలె. మళ్లీ ఇప్పుడు ఆ పాటలను రాయాల్సిన, పాడుకోవాల్సిన గత్యంతరం పట్టడం తెలంగాణ చేసుకున్న దురదృష్టం.

# డీలిమిటేషన్‌పై గొంతెత్తాలి!



951-52లో దేశ జనాభా 36 కోట్లు కాగా, అప్పుడు లోక్‌సభ సీట్లు 489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశ జనాభా 54 కోట్లు. అప్పుడు సీట్ల సంఖ్యను 545కు పెంచారు. 1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. సంఖ్యాబలంతో లోక్‌సభ, రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు-2025ను ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింపజేసుకున్నది. జేడీయూ, టీడీపీ వంటి మిత్రపక్షాల సహకారం బీజేపీకి తోడైంది. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. అయితే వక్ఫ్ బిల్లు విషయంలో దూకుడుగా వెళ్లిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ.. డీలిమిటేషన్ విషయంలోనూ అలాగే వ్యవహరించే అవకాశమున్నది. ఎన్డీఏ, ఇండియా కూటములతో సంబంధం లేకుండా దక్షిణాది రాష్ట్రాలు కలిసికట్టుగా పోరాడకపోతే.. దక్షిణాది రాష్ట్రాలకు, ఇక్కడి ప్రజలకు తీరని నష్టం జరిగే ప్రమాదముంది. జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన జరిగితే లోక్‌సభ స్థానాల సంఖ్య భారీగా పెరుగుతుంది. అదే జరిగితే ఉత్తరాది రాష్ట్రాలు భారీగా లబ్ధి పొందుతాయి. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, భవిష్యత్తులో దక్షిణాది గళానికి విలువ లేకుండాపోతుంది.1951-52లో దేశ జనాభా 36 కోట్లు కాగా, అప్పుడు లోక్‌సభ సీట్లు 489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశ జనాభా 54 కోట్లు. అప్పుడు సీట్ల సంఖ్యను 545కు పెంచారు. 1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను నియంత్రిస్తే లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో లోక్‌సభ సీట్ల సంఖ్యకు మరో 25 ఏండ్లపాటు 1971 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణ చేశారు. 2001లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా.. అప్పటి ప్రధాని వాజపేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు. లోక్‌సభ సీట్ల సంఖ్య పెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ 2026లో ఎలాగైనా నియోజకవర్గాలను పునర్విభజించాలని భావిస్తున్నది. జనగణనను పూర్తి చేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా? అనేది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉన్నది.ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం 80 లోక్‌సభ స్థానాలున్నాయి. పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్ల సంఖ్య 120కి చేరుకునే అవకాశం ఉంది. రాజస్థాన్, బీహార్, మధ్యప్రదేశ్ సహా ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగే ఆస్కారం ఉంది. 1952లో పార్లమెంట్ స్థానాల సంఖ్య 489 ఉన్నప్పుడు, అందులో దక్షిణాది వాటా 25.35 శాతం. 1967లో సీట్ల సంఖ్య 522కి కాగా, దక్షిణాది వాటా 24.13 శాతానికి పడిపోయింది. 1977లో సీట్ల సంఖ్య 545కు చేరగా, దక్షిణాది సీట్ల వాటా 23.85 శాతానికి పడిపోయింది. అయితే, ప్రస్తుతం డీలిమిటేషన్‌తో తెలంగాణలో లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 20కి మాత్రమే పెరుగుతాయి. ఏపీలో 25 నుంచి 28కి, తమిళనాడులో 39 నుంచి 41కి సీట్లు పెరిగే ఆస్కారం ఉంది.జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదిలోని నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటే పార్టీ సులభంగా కేంద్రంలో అధికార పీఠాన్ని కైవసం చేసుకుంటుంది. దీంతో దక్షిణాది రాష్ట్రాలు తమ హక్కులను కోల్పోయే ప్రమాదముంది. ఇప్పటికే జాతీయ భాష అంటూ హిందీని రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. నిధుల విషయంలోనూ మొదటి నుంచీ అన్యాయం జరుగుతున్నది. ఈ తరుణంలో పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గితే దక్షిణాదిని కేంద్రం అస్సలు పట్టించుకోదు.డీలిమిటేషన్ వల్ల మనకు జరిగే అన్యాయంపై దక్షిణాదికి చెందిన మెజారిటీ రాజకీయ పార్టీలు ఏకమై జేఏసీగా ఏర్పడి పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే తమిళనాడులో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, పినరయి విజయన్, భగవంత్ మాన్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇందులో పాల్గొన్నారు. పలు తీర్మానాలను ఆమోదించి కేంద్రం ముందుంచారు. డీలిమిటేషన్‌ను మరో 25 ఏండ్లు వాయిదా వేయాలన్నది ఇందులో ముఖ్యమైనది. జేఏసీ రెండో సమావేశాన్ని తెలంగాణలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపిన టీడీపీ, జనసేనతోపాటు వైఎస్ఆర్‌సీపీ సైతం ఈ దక్షిణాది రాజకీయ పార్టీల జేఏసీలో యాక్టివ్‌గా కనిపించడం లేదు. సీట్ల వాటాలో దక్షిణాదికి నష్టం జరిగితే అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంటుందని ఆ రాష్ట్రంలోని రాజకీయ పార్టీల నాయకులు గుర్తించాలి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు దక్షిణాదికి అన్యాయం చేసే డీలిమిటేషన్‌పై పోరాడాలి. లేకపోతే ప్రజల ముందు ముద్దాయిలుగా నిలబడాల్సి ఉంటుంది.

# అధ్యక్షుడి ఎంపిక.. అంతర్మథనం




బీజేపీ తర్వాతి అధ్యక్షుడు ఎవరన్న దానిపై ప్రస్తుతం సర్వత్రా చర్చ జరుగుతున్నది.ఆరెస్సెస్, బీజేపీ నాయకుల మధ్య కుదిరే ఏకాభిప్రాయంపై ఆధారపడే కమలం అధ్యక్షుడి ఎంపిక జరుగుతుందనేది గత అనుభవాలను బట్టి అర్థమవుతున్నది. అయితే, ఈసారి అందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తున్నది. మార్చి 30న నాగ్‌పూర్‌లోని ఆరెస్సెస్ కేంద్ర కార్యాలయంలో ప్రధాని మోదీ పర్యటించారు. బీజేపీ అధ్యక్షుడి ఎంపికలో గతంలో ఆరెస్సెస్‌దే పెత్తనం సాగేది. అయితే, ఇదంతా 2014కు ముందు ముచ్చట. 2014, 2019 ఎన్నికల్లో మిత్రపక్షాల మద్దతు అవసరం లేకుండా బీజేపీని మోదీ సోలోగా ఎప్పుడైతే అధికారంలోకి తీసుకువచ్చారో అప్పట్నుంచి పరిస్థితి మారిపోయింది. కానీ, 2024లో సీన్ మళ్లీ రివర్స్ అయ్యింది. ఈ ఎన్నికల్లో బీజేపీకి మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో పార్టీ అధ్యక్షుడి ఎంపికలో మోదీ ప్రభావం నామమాత్రంగా మారడంతో.. తమ ఉనికిని చాటుకోవడానికి ఆరెస్సెస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. మరోవైపు తమకు నచ్చిన వ్యక్తిని అధ్యక్షుడిగా ప్రకటించాలని మోదీ-షా వర్గం పట్టుబడుతున్నది. వెరసి సంఘ్‌పరివార్ నేతలు, బీజేపీ నాయకుల మధ్య నెలకొన్న ఈ వివాదం కారణంగా బీజేపీ అధ్యక్షుడి ఎంపికలో తీవ్రమైన జాప్యం నెలకొన్నట్టు అర్థమవుతున్నది.బీజేపీ తర్వాతి అధ్యక్షుడు ఎవరన్న దానిపై ప్రస్తుతం సర్వత్రా చర్చ జరుగుతున్నది.ఆరెస్సెస్, బీజేపీ నాయకుల మధ్య కుదిరే ఏకాభిప్రాయంపై ఆధారపడే కమలం అధ్యక్షుడి ఎంపిక జరుగుతుందనేది గత అనుభవాలను బట్టి అర్థమవుతున్నది. అయితే, ఈసారి అందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తున్నది. మార్చి 30న నాగ్‌పూర్‌లోని ఆరెస్సెస్ కేంద్ర కార్యాలయంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఆరెస్సెస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ మెమోరియల్‌ను ఆయన సందర్శించారు. అదే సమయంలో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్‌తో మోదీ భేటీ అయ్యారు. దీంతో అధ్యక్షుడి ఎంపిక విషయంలో ఆరెస్సెస్-బీజేపీ మధ్య నెలకొన్న పొరపొచ్చాలకు ముగింపు పలకడంతో పాటు కొత్త అధ్యక్షుడి ఎంపిక త్వరలోనే జరుగుతుందని అందరూ భావించారు. అయితే, అలా జరగలేదు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్-భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో అధ్యక్షుడి ఎంపికకు మరింత సమయం పట్టేలా కనిపిస్తున్నది. 2020లో బీజేపీ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన జగత్ ప్రకాశ్ నడ్డా ఇప్పటికీ ఆ పదవిలో కొనసాగుతున్నారు. బీజేపీలో సాధారణంగా 'వన్ మ్యాన్, వన్ పోస్ట్' అనే నిబంధన ఉంటుంది. అయితే, ఈ సూత్రానికి అతీతంగా నడ్డా అధ్యక్ష పదవితో పాటు ఆరోగ్య మంత్రిగా, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా పలు పదవులను చేపట్టడం గమనార్హం. నిర్ణీత సమయంలో అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియను చేపట్టడం ఆ పార్టీలో ఓ ఆనవాయితీగా, నియమంగా ఉండేది. అయితే, ఈసారి అది గాడి తప్పినట్టు తెలుస్తున్నది.గత చరిత్రను చూసుకుంటే, ఆరెస్సెస్ ఎంపిక చేసిన వ్యక్తినే బీజేపీ అధ్యక్షుడిగా నియమించడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే, గడిచిన పదేండ్లలో చూడని విధంగా నిరుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో అధ్యక్షుడి ఎంపికలో తన ఉనికిని చాటుకోవడానికి, బీజేపీ నియంత్రణను తగ్గించడానికి ఆరెస్సెస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మరుసటి ఏడాది దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడుతో పాటు పశ్చిమబెంగాల్‌లో, ఆ తర్వాతి ఏడాది సంఘ్ పరివార్‌కు అడ్డాలుగా పిలిచే యూపీ, గుజరాత్ అసెంబ్లీలకూ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో పార్టీ క్యాడర్‌పై పట్టున్న విశ్వాసపాత్రుడిని అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని ఆరెస్సెస్ భావిస్తున్నది. ఈ క్రమంలోనే 2024 ఆగస్టులో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నివాసంలో అత్యున్నత స్థాయి భేటీ జరిగింది. ఈ సమావేశంలో జేపీ నడ్డా, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ అగ్రనేత దత్తాత్రేయ హెూసబాలే, ఆరెస్సెస్ సంయుక్త కార్యదర్శి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. సంస్థాగత నైపుణ్యాలు కలిగిన వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించాలని ఆరెస్సెస్ ప్రయత్నిస్తుండగా, మోదీ-షా ద్వయం మెప్పు పొందిన వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించాలని బీజేపీ పరివారం పట్టుబడుతున్నది.గడిచిన పదేండ్లలో బీజేపీ అధ్యక్షుడు పార్టీకి సంబంధించిన వ్యక్తిగా కంటే మోదీ ప్రభుత్వానికి సంబంధించిన వ్యక్తిగా ఎక్కువగా పని చేసినట్టు ఆరెస్సెస్ భావిస్తున్నది. అయితే, ఇప్పుడు ఎంపిక చేసే వ్యక్తి ప్రభుత్వం నీడలో కాకుండా స్వతంత్రంగా పనిచేయాలని సంఘ్ పరివార్ కోరుకుంటున్నది. అడ్మినిస్ట్రేటివ్, ఆర్గనైజేషనల్ స్కిల్స్ కలిగిన సంఘ్ నేత శివరాజ్‌సింగ్ చౌహాన్ లేదా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ లేదా బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి సంజయ్ జోషీని బీజేపీ తర్వాతి అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని ఆరెస్సెస్ భావిస్తున్నది. అయితే, దీనికి భిన్నంగా.. కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టార్ లేదా భూపేంద్ర యాదవ్ లేదా ధర్మేంద్ర ప్రధాన్‌ను అధ్యక్ష పీఠంపై కూర్చోబెట్టాలని బీజేపీ నాయకత్వం తలపోస్తున్నది. ఒకవేళ, దక్షిణాదికి అవకాశం ఇవ్వాలనుకుంటే.. తెలంగాణ నుంచి ఎవరో ఒకరికి లేదా మహిళకు అవకాశం కల్పించాలనుకుంటే ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరికి పట్టం కట్టాలని బీజేపీ భావిస్తున్నది. కాగా యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాలకు బీజేపీ అధ్యక్షులను నియమించాల్సి ఉన్నది. ఈ క్రమంలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపికపై ఆరెస్సెస్, బీజేపీ మధ్య చర్చలు త్వరలోనే కొలిక్కివచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది.

# టీసీఎస్ లాభం 12,380 కోట్లు

TATA CONSULTANCY SERVICES

దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.12,380 కోట్ల నికర లాభం ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైన రూ.11,058 కోట్ల లాభంతో పోలిస్తే 11.95 శాతం ఎగబాకింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 5.6 శాతం ఎగబాకి రూ. 60,583 కోట్ల నుంచి రూ.63,973 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన రూ.64,259 కోట్లతో పోలిస్తే భారీగా తగ్గింది. గత త్రైమాసికంలో కొత్తగా 10.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు వచ్చాయని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివాసన్ తెలిపారు.

సంస్థకు భారత్ నుంచి సమకూరిన ఆదాయంలో 70 శాతం పెరుగుదల నమోదైంది. మొత్తం ఆదాయంలో ఈ వాటా 9 శాతంగా ఉన్నది.

గత త్రైమాసికంలో బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాల నుంచి 3.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు లభించాయి.

గత మూడు నెలల్లో సంస్థ నుంచి 5 వేల మంది సిబ్బంది వెళ్లిపోయారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 6.07 లక్షలుగా ఉన్నారు.

ఉద్యోగుల వలసలు 13 శాతంగా నమోదయ్యాయి.

ఈ ఏడాది కొత్తగా క్యాంపస్‌ల నుంచి 40 వేల మందిని నియమించుకోనున్న సంస్థ..వచ్చే ఏడాది దీనికంటే అధికంగా రిక్రూట్ చేసుకోనున్నది.

ప్రస్తుత సంవత్సరానికిగాను ప్రతిషేరుకు రూ.66 ప్రత్యేక డివిడెండ్‌ను కలుపుకొని మొత్తంగా రూ.76 డివిడెండ్‌ను చెల్లించనున్నది.

### నష్టాల్లోనే దేశీయ స్టాక్ మార్కెట్లు

## 528 పాయింట్లు పతనమైన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో మిశ్రమ ఫలితాలతో పాటు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, కార్పొరేట్ కంపెనీలు త్రైమాసిక ఫలితాల ప్రకటనల నేపథ్యంలో మార్కెట్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 78,206.21 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటిక సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో 78,206.21 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. ఒక దశలో 77,542.92 పాయింట్ల కనిష్ఠానికి పతనమైంది. చివరకు స్వల్పంగా కోలుకుంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 528.28 పాయింట్లు పతనమై.. 77,620.21 వద్ద ముగిసింది. నిఫ్టీ 162.45 పాయింట్లు తగ్గి 23,526.50 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో దాదాపు 1,175 లాభపడగా.. మరో 2,610 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, ఓఎన్‌జీసీ, టాటా స్టీల్, కోల్ ఇండియా, బీపీసీఎల్ నష్టపోయాయి. హెచ్‌యూఎల్, బ్రిటానియా ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఎంఅండ్ఎం, బజాజ్ ఆటో లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా అన్ని సూచీలు.. ఐటీ, మెటల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, పవర్, రియాల్టీ ఒకటి నుంచి రెండుశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు తగ్గుముఖం పట్టాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 85.86 వద్ద ఉన్నది.

### వారాంతంలో కూడా భారీ నష్టాలు

## ఆల్‌టైం కనిష్టానికి రూపాయి



దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో (జనవరి 10న) భారీ నష్టాలతో ముగిశాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 241 పాయింట్లు పడిపోయి 77,378.62 వద్దకు చేరుకోగా, నిఫ్టీ 95 పాయింట్లు తగ్గిపోయి 23,431కు చేరింది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 769 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 1160 పాయింట్లు పతనమయ్యాయి. దీంతో మదుపర్లు ఒక్కరోజులోనే లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు. మధ్యాహ్నం 3 గంటలకు 779 షేర్లు పురోగమించగా, 3,173 షేర్లు క్షీణించాయి. 93 షేర్లు మారలేదు.

**కరెన్సీ బలహీనత**

ఈ క్రమంలోనే 52 వారాల గరిష్టాన్ని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 99 కాగా, 52 వారాల కనిష్ట స్థాయిని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 255గా ఉంది. అప్పర్ సర్క్యూట్‌లో మొత్తం 166 షేర్లు, లోయర్ సర్క్యూట్‌లో 366 షేర్లు ట్రేడయ్యాయి. వ్యవసాయేతర పేరోల్స్ నివేదిక నేపథ్యంలో డాలర్ పుంజుకుంది. దీంతో ప్రాంతీయ కరెన్సీ బలహీనత పెరిగింది. ఈ నేపథ్యంలో డాలర్‌తో పోలిస్తే భారతీయ రూపాయి ఆల్ టైమ్ కనిష్ట స్థాయి 85.9400కి చేరుకుంది.

**టాప్ 5 లాసింగ్ స్టాక్స్**

ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు టాప్ గెయినర్లుగా టెక్ మహీంద్రా, టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు టాప్ గెయినర్లుగా, టెక్ మహీంద్రా, టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది.

**ఇక రంగాల వారీగా చూస్తే..**

రంగాల వారీగా నిఫ్టీ ఐటీ లాభాలలో అగ్రగామిగా 3.44 శాతం పెరిగింది. మీడియా (3.59 శాతం తగ్గింది), రియాల్టీ (2.77 శాతం తగ్గింది), బ్యాంక్ (2.72 శాతం తగ్గింది). హెల్త్‌కేర్ (2.21 శాతం) తగ్గింది. టెక్ స్టాక్‌లు కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, బేరిష్ సెంటిమెంట్‌ను ప్రతిబింబిస్తూ మెటల్స్, ఫైనాన్షియల్స్ ఒత్తిడిలోకి వెళ్లాయి.

**ప్పందాలు..**

గుజరాత్ ఫ్లోరోకెమికల్స్ లిమిటెడ్ కంపెనీ అనుబంధ సంస్థ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ద్వారా విదేశీ అనుబంధ సంస్థను విలీనం చేయడం గురించి ఎక్స్ఛేంజీకి తెలియజేసింది. డిష్మాన్ కార్బోజెన్ ఎమెసిస్ లిమిటెడ్ తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థగా ప్రకటించింది. బెంగళూరులో రూ. 700 కోట్ల భూ సేకరణ తర్వాత పురవంకర షేర్లు 2.22% పడిపోయాయి. పురవంకర షేర్లు 2.22% తగ్గి రూ. 362.70 వద్ద ట్రేడయ్యాయి. రూ. 700 కోట్ల ఆదాయంతో గృహనిర్మాణ ప్రాజెక్టును నిర్మించేందుకు కంపెనీ బెంగళూరులో 3.63 ఎకరాల భూమిని సేకరించింది.

# దేశ నిర్మాణమే మా ప్రధాన లక్ష్యం

# చైర్మన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ

ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పలువురు సెలబ్రిటీలు సైతం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది. దేశ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొంది. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక సామర్థ్యాలను ఎల్ అండ్ టీ మెరుగుపరిచిందని వివరించింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అసాధారణ ఫలితాలు సాధించాలంటే అసాధారణమైన కృషి అవసరమని పేర్కొంది. ఈ విస్తృత లక్ష్యాన్నే చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తాయని వివరణ ఇచ్చింది.

**వారానికి 90 గంటలు పని చేయాలన్న ఎల్అండ్‌టీ చైర్మన్**



ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎల్అండ్‌టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్‌లైన్‌లో సుబ్రహ్మణ్యన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలేకపోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు. అంతటితో ఆగని సుబ్రహ్మణ్యన్.. వారానికి 90 గంటలు పని చేయాలని సైతం ఆయన సెలవిచ్చారు. తాను ఒక చైనా వ్యక్తితో మాట్లాడానని, చైనా కార్మికులు వారానికి 90 గంటలు పని చేస్తారని, అమెరికన్లు 50 గంటలే పని చేస్తారు కాబట్టి కొన్ని రోజుల్లో అమెరికాను చైనా దాటేస్తుందని ఆ వ్యక్తి చెప్పినట్టు సుబ్రహ్మణ్యన్ చెప్పుకొచ్చారు. 'మీరు కూడా ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే వారానికి 90 గంటలు పని చేయాల్సిందే. ముందుకొచ్చి పని చేయండి' అని ఆయన పిలుపునిచ్చారు. ఆయనపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఉద్యోగుల వ్యక్తిగత జీవితాలను చిన్నచూపు చూసేలా ఆయన మాట్లాడుతున్నారని విమర్శిస్తున్నారు.

# స్మాల్-మిడ్ క్యాప్‌దే హవా



### స్టాక్ మార్కెట్లలో మ్యూచువల్ ఫండ్ స్కీముల జోరు
### డిసెంబర్‌లో 14 శాతం ఎగిసిన పెట్టుబడులు

మ్యూచువల్ ఫండ్స్ ఈక్విటీ స్కీముల్లోకి వచ్చే పెట్టుబడులు గత నెలలో 14 శాతానికిపైగా పెరిగాయి. డిసెంబర్‌లో రూ. 41,156 కోట్లకు చేరాయి. నిజానికి దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదొడుకుల్లో ఉన్నప్పటికీ ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం విశేషం. కాగా, చిన్న, మధ్యతరహా మ్యూచువల్ ఫండ్స్ స్కీములు మదుపరులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. దీంతో గత నెల రికార్డు స్థాయికి పెట్టుబడులు వెళ్లాయని భారతీయ మ్యూచువల్ ఫండ్స్ సంఘం (యాంఫీ) తాజాగా తెలియజేసింది.

**సిప్‌లు ఆకర్షణీయం**

సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు (సిప్) మదుపరులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. నవంబర్‌తో చూస్తే డిసెంబర్‌లో సిప్‌ల్లోకి పెట్టుబడులు రూ.25,320 కోట్ల నుంచి రూ.26,459 కోట్లకు పెరిగాయి. దీంతో సిప్ నిర్వహణలోని మొత్తం ఆస్తులు రూ.13.63 లక్షల కోట్లకు చేరాయి. మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలో ఉన్న ఆస్తుల్లో ఇది దాదాపు ఐదో వంతుకు సమానం. గత ఏడాది డిసెంబర్ 31నాటికి మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తులు రూ.66.93 లక్షల కోట్లుగా ఉన్నాయి. అయితే నవంబర్ 30న ఇవి రూ.68.08 లక్షల కోట్లుగా ఉన్నాయి. కాగా, స్టాక్ మార్కెట్లు దిద్దుబాటు దిశగా వెళ్లడంతో డెట్ స్కీముల నుంచి రూ.1.27 లక్షల కోట్ల పెట్టుబడులను మదుపరులు వెనక్కి తీసుకున్నారని, దానివల్లే ఈ తగ్గుదల అని యాంఫీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని తెలిపారు.

**ముున్ముందు అనిశ్చిత పరిస్థితులే..**

సమీప భవిష్యత్తులో దేశీయ స్టాక్ మార్కెట్లలో అనిశ్చిత పరిస్థితుల్నే చూస్తామని యాంఫీ సీఈవో వెంకట్ చలసాని చెప్తున్నారు. అమెరికాలో అధ్యక్షుడిగా ట్రంప్ వస్తుండటం.. మార్కెట్లను ఎక్కువగా ప్రభావితం చేయవచ్చని అంటున్నారు. ప్రతీకార సుంకాలు ప్రభావం చూపవచ్చన్న అంచనాలున్నాయి. అయితే దేశీయ మదుపరులు స్టాక్స్‌లో పెట్టుబడులపట్ల ఆసక్తితోనే ఉంటారన్న అభిప్రాయాన్ని చలసాని వ్యక్తం చేశారు. సిప్ పెట్టుబడులు.. స్టాక్ మార్కెట్లపై ఇన్వెస్టర్లకున్న ఉన్న విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు.

**33 న్యూ ఫండ్ ఆఫర్స్**

అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు డిసెంబర్‌లో మొత్తం 33 కొత్త ఫండ్లను ఆఫర్ చేశాయి. వీటి ద్వారా రూ.13,643 కోట్లకుపైగా నిధులను సమీకరించాయి. అంతకుముందు నెల నవంబర్‌లో 18 స్కీములు పరిచయమవగా, రూ.4,000 కోట్ల నిధుల సమీకరణే జరిగినట్టు యాంఫీ తాజాగా ప్రకటించింది. ఇదిలావుంటే థీమ్యాటిక్ కేటగిరీ డిసెంబర్‌లో రూ.15,331 కోట్ల పెట్టుబడుల్ని అందుకున్నది. నవంబర్‌లో ఇది రూ.7,658 కోట్లే. ఇక మిడ్‌క్యాప్ కేటగిరీలోకి రూ.5,093 కోట్లు, స్మాల్‌క్యాప్ రూ.4,667 కోట్లను పొందాయి. బడా స్కీముల్లోకి రూ.2,010 కోట్లు వచ్చాయి. గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌ల్లోకి రూ.640 కోట్ల పెట్టుబడులు వచ్చాయని యాంఫీ సీఈవో చలసాని చెప్పారు.

# మార్కెట్లకు బ్లూ-చిప్ దెబ్బ

**అమ్మకాల ఒత్తిడిలో బడా షేర్లు**
**సెన్సెక్స్ 528, నిఫ్టీ 162 పాయింట్లు డౌన్**

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలకు లోనయ్యాయి. మార్కెట్ హెవీ వెయిట్ షేర్లైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను ప్రకటించే ఆర్థిక ఫలితాలు ఎలా? ఉంటాయోనన్న భయాందోళనలు మదుపరులను వెంటాడాయి. అలాగే తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. పేలవమైన చైనా రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలు, అమెరికా బాండ్లలో అమ్మకాల ఒత్తిడి కూడా నష్టపర్చాయి. ఈ క్రమంలోనే అంతా పెట్టుబడుల ఉపసంహరణకు తెగబడ్డారు. దీంతో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 528.28 పాయింట్లు లేదా 0.68 శాతం పడిపోయి 78వేల మార్కుకు దిగువన 77,620.21 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 605.57 పాయింట్లు క్షీణించడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 162.45 పాయింట్లు లేదా 0.69 శాతం దిగజారి 23,526.50 వద్ద ముగిసింది.

**సెన్సెక్స్ 30 షేర్లలో..**

టాటా స్టీల్, జొమాటో, ఎల్అండ్‌టీ, టాటా మోటర్స్, అదానీ పోర్ట్స్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు ప్రధానంగా సెన్సెక్స్‌లో నష్టాలను చవిచూశాయి. దేశీయ ఐటీ రంగ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అక్టోబర్-డిసెంబర్‌కుగాను 11.95 శాతం వృద్ధితో రూ.12,380 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. అయితే మార్కెట్ ముగిశాక ఈ ఆర్థిక ఫలితాలు వెలువడ్డాయి. దీంతో ఆ షేర్‌పై ఈ ప్రభావం లేకుండాపోయింది.

ఇక నెస్లే, హిందుస్థాన్ యునీలివర్, ఎంఅండ్ఎం, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు పుంజుకున్నాయి.

**రంగాలవారీగా..**

రియల్టీ 2.90 శాతం, చమురు-గ్యాస్ 2.19 శాతం, ఎనర్జీ 1.83 శాతం, పవర్ 1.68 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.54 శాతం, బీఎస్ఈ ఫోకస్డ్ ఐటీ 1.14 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.17 శాతం, మిడ్‌క్యాప్ 0.96 శాతం మేరకు పడిపోయాయి. కాగా, ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. ఐరోపా మార్కెట్లూ మిశ్రమంగా ట్రేడ్ అవుతున్నాయి.



# ఇండియాఏఐతో మైక్రోసాఫ్ట్ జట్టు



### 2026 నాటికి 5 లక్షల మందికి 'ఏఐ'లో శిక్షణ
### మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ చందోక్ వెల్లడి

కేంద్ర ప్రభుత్వానికి చెందిన కృత్రిమ మేధ (ఏఐ) ప్రాజెక్ట్ 'ఇండియాఏఐ'తో అమెరికన్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ చేతులు కలిపింది. ఈ భాగస్వామ్యంలో దేశంలోని విద్యార్థులు, టీచర్లు, డెవలపర్లు, ప్ర?భుత్వ అధికారులు, మహిళా పారిశ్రామికవేత్తలు సహా మొత్తం 5 లక్షల మందికి ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ వెల్లడించారు. "భారత్‌లో 20 లక్షల మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు గత ఏడాదే ప్రకటించాం. ఇప్పటికే 24 లక్షల మందికి శిక్షణ అందించాం. వచ్చే ఐదేళ్లలో కోటి మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తాజాగా ప్రకటించడం జరిగింది. ఇందుకోసం ఇండియాఏఐ మిషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకు న్నాం. ఈ ఒప్పందంలో భాగంగా 5 లక్షల మందికి శిక్షణ అందిస్తాం" అని చందోక్ పేర్కొన్నారు. తాజా ఒప్పందంలో భాగంగా మైక్రోసాఫ్ట్ 10 రాష్ట్రాలోని 20 నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్ఎసటీఐ), ఎన్ఐఈఎల్ఐటీ సెంటర్లలో ఏఐ ప్రొడక్టివిటీ ల్యాబ్స్‌ను మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రాల ద్వారా 20,000 మంది టీచర్లకు ఏఐ ఫండమెంటల్స్ శిక్షణ ఇవ్వడంతోపాటు 200 ఐటీఐల్లో 1,00,000 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ఏఐ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు కంపెనీ వెల్లడించింది. అలాగే, 'ఏఐ క్యాటలిస్ట్స్' పేరుతో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేయనున్నట్లు చందోక్ వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా గ్రామాల్లో ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించడంతోపాటు లక్ష మంది ఏఐ డెవలపర్లకు మద్దతివ్వనున్నారు. సమాజానికి పనికివచ్చే పరిష్కారాల అభివృద్ధిని ప్రోత్సహించనున్నారు.

**సరికొత్త ఆవిష్కరణల కోసంకృషి చేయాలి: నాదెళ్ల**


కృత్రిమ మేధలో సరికొత్త ఆవిష్కరణల కోసం భారత్ కృషి చేయాలని, సొంత ఫౌండేషనల్ మోడల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని మైక్రోసాఫ్ట్ సారథి సత్య నాదెళ్ల అన్నారు. కానీ, ఇందుకు పెట్టుబడుల లేమి ప్రధాన అవరోధమని, ఒక్క పురోగతి మొత్తం స్థితిగతులను మార్చగలదన్నారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఏఐ టూర్ రెండో రోజు (బుధవారం) నాదెళ్ల ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ భాషలు, ఏఐ ద్వారా పారిశ్రామిక పరివర్తనం అంశాల్లో భారత్ గొప్పగా కృషి చేయాలన్నారు. ప్రస్తుతం భారత్ గూగుల్, ఓపెన్ ఏఐ తదితర సంస్థలు అభివృద్ధి చేసిన ఏఐ ఇంజన్లు లేదా ఫౌండేషనల్ మోడల్స్‌ను ఉపయోగించుకుంటోంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 06 - 05 - 2025

# చీర కట్టి చిన్నది భలే క్యూట్ ఉన్నది



అక్కినేని వారి 'మనం' సినిమాలో చిన్న పాత్రలో నటించడం ద్వారా టాలీవుడ్ కు పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. ఊహలు గుసగుసలాడే సినిమాతో హీరోయిన్‌గా మారిన రాశి ఖన్నా తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాలు చేసింది. ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను సొంతం చేసుకుంది. అయితే స్టార్ హీరోలకు జోడీగా మాత్రం ఈ అమ్మడికి నటించే అవకాశాలు దక్కలేదు. ముందు ముందు ఈ అమ్మడు టాలీవుడ్ లో మళ్లీ బిజీ అవ్వాలని ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ తన సొంతం అంటూ ఈ అమ్మడు నిరూపించింది.దఊహలు గుసగుసలాడే సినిమాలో హీరోయిన్‌గా నటించిన ఈ అమ్మడు ఆ తర్వాత వెంటనే జోరు, జిల్ సినిమాల్లో నటించింది. కెరీర్ ఆరంభంలో కాస్త బరువు ఎక్కువగా ఉన్న రాశి ఖన్నా తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో రాణించాలంటే బరువు తక్కువ ఉండాలి, సన్నగా నాజూకుగా ఉండాలని బరువు తగ్గింది. బరువు తగ్గిన తర్వాత రాశి ఖన్నా మరింత అందంగా కనిపించింది. దాంతో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారింది. ఒకానొక సమయంలో ఖాళీ లేనంత బిజీగా సినిమాలు చేయడం ద్వారా కొన్ని సినిమాలను వదులుకోవాల్సి వచ్చిందట. ఇప్పుడు మాత్రం కోలీవుడ్‌లో ఈ అమ్మడు సినిమాలు చేస్తోంది.ఇండస్ట్రీలో ఈ అమ్మడి జోరు తగ్గిందని అనుకున్న ప్రతిసారీ ఏదో ఒక మంచి సినిమా పడుతుంది. దాంతో తిరిగి పుంజుకుంటూ ఉంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో ఈమె సందడి కనిపించడం లేదు. అయినా కూడా భవిష్యత్తులో తిరిగి వరుస సినిమాలు చేయడం ఖాయం అంటూ ఇలాంటి ఫోటోలు చూసిన సమయంలో అనిపిస్తుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే అందంతో పాటు చీర కట్టులో భలే క్యూట్‌గా ఉంది అంటూ నెటిజన్స్ నుంచి ప్రశంసలు దక్కించుకుంటూ ఉంది. అందంతో పాటు అభినయం ఈమె సొంతం. చీర కట్టులో చక్కని క్యూట్ అందం ఈమె సొంతం అని నిరూపితం అయింది.సాధారణంగా హీరోయిన్స్ మోడ్రన్ డ్రెస్ ల్లో, స్కిన్ షో చేసిన ఫోటో షూట్స్ వైరల్ అవుతాయి. కానీ రాశి ఖన్నా ఇలా సింపుల్ గా చీర కట్టులో కనిపించినా వైరల్ అవుతోంది. స్కిన్ షో చేయకుండానే అందంగా కనిపిస్తూ కవ్విస్తున్న రాశి ఖన్నా ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయిలో అందంగా కనిపిస్తున్న రాశి ఖన్నాను ఎందుకు టాలీవుడ్ స్టార్ హీరోలు పట్టించుకోవడం లేదు అంటూ ఆమె ఫ్యాన్స్ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు అయినా టాలీవుడ్ లో రాశి ఖన్నా వరుస సినిమాలు చేయాలని ఆమె ఫ్యాన్స్ ఆశ పెట్టుకున్నారు. మరి రాశి ఖన్నాకు పూర్వ వైభవం దక్కేనా చూడాలి.



# రాయ్ లక్ష్మి కిల్లర్ లుక్ వైరల్



రాయ్ లక్ష్మి ఏం చేసినా స్పైసీగా ఉంటుంది. తాజాగా రాయ్ లక్ష్మీ షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో మంటలు పెడుతోంది. సోషల్ మీడియాల్లో ఈ కొత్త లుక్ క్షణాల్లో వైరల్ గా మారింది. అభిమానులు లైక్ లు క్లిక్ లతో హోరెత్తిస్తున్నారు. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో గుబులు పెంచుతోంది. / కొన్ని వరుస పరాజయాల తర్వాత రాయ్ లక్ష్మి నటన పరంగా ప్రయత్నాలకు ఫుల్ స్టాప్ పడింది. ఇటీవల ఈ భామ కేవలం ఫోటోషూట్లతో కాలక్షేపం చేస్తోంది. రాయ్ లక్ష్మీ ఫోటోషూట్లకు నెట్ లో బోలెడంత గిరాకీ ఉంది. తాజా ఫోటోషూట్ లో బ్లాక్ సూట్ ధరించి అందాలను ఆరాంగా ఆరబోస్తోంది. లక్ష్మీ రాయ్ తిరిగి ఫామ్ లోకి వచ్చేసింది అంటూ అభిమానులు సంబర పడుతున్నారు. కాంచన మాల కేబుల్ టీవీ చిత్రంతో టాలీవుడ్ లో ప్రవేశించిన రాయ్ లక్ష్మీ తెలుగు-తమిళంలో బిజీ ఆర్టిస్టుగా కొనసాగింది. ఆ తర్వాత జూలీ 2తో బాలీవుడ్ లోను ప్రవేశించింది. అయితే అక్కడ ఆశించిన విజయాలు దక్కలేదు. ఆ తర్వాత వెబ్ సిరీస్ పాయిజన్ 2లో నటించి వీక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఇక తమిళ సినిమాల్లోకి కర్కా కసదర తో రంగ ప్రవేశం చేసింది. తెలుగు చిత్ర పరిశ్రమతో పోలిస్తే తమిళ సినిమా రంగంలోనే లక్ష్మీకి ఎక్కువ అవకాశాలు వచ్చాయి. జాతకాల పిచ్చి ఉన్న రాయ్ లక్ష్మి జ్యోతిష్కులను సంప్రదించి సమస్యలు లేని కాలం తర్వాత ఆమె తమిళ చిత్ర పరిశ్రమలో తిరిగి ప్రవేశించింది. అక్కడ అనేక విజయవంతమైన చిత్రాలలో నటించింది. వెండితెరపై తన అద్భుతమైన అందంతో ప్రేక్షకులను ఆకర్షించింది. రాయ్ లక్ష్మి గత సంవత్సరం ది లెజెండ్ చిత్రంలో అరుల్ శరవణన్‌తో కలిసి ఒక విలక్షణమైన పాటలో నర్తించి అందరి దృష్టిని ఆకర్షించింది. రాయ్ లక్ష్మీ తెలుగులో ఖైదీనంబర్ 150 లో రత్తాలు సాంగ్ లో నర్తించింది. ఆ తర్వాత చాలా సినిమాల్లో అవకాశాలొచ్చాయి.



# ముద్దు సీన్ కోసం అదనంగా కోటి చెల్లించిన హీరో





ఈ కాలం సినిమాల్లో రొమాంటిక్ సీన్లు చాలా కామన్.. అదే 40 ఏళ్ల క్రితం అలాంటి సీన్లు థియేటర్స్‌లో రన్ అయితే పెద్ద చర్చనీయాంశం అని చెప్పవచ్చు. 1988లో బాలీవుడ్‌లో విడుదలైన 'దయావన్' సినిమా పెద్ద సన్సేషన్ అని చెప్పవచ్చు. ఆ కాలం నాటి సినిమాలను ఫాలో అయ్యే వారికి దాని ప్రభావం ఏంటో బాగా తెలుసు. వినోద్ ఖన్నా, మాధురీ దీక్షిత్ నటించిన 'దయావన్' మూవీ విడుదలైన సమయంలో ఎన్నో సంచలనాలను క్రియేట్ చేసింది. ఈ సినిమాలో వారిద్దరి మధ్య తెరకెక్కించిన మోస్ట్ రొమాంటిక్ సీన్ ఉండటంతో అప్పట్లో పెద్ద దుమారమే రేగింది. ఈ చిత్రం విడుదల సమయానికి మాధురీ దీక్షిత్ వయస్సు కేవలం 20 సంవత్సరాలు. ఆపై ఆమె ఇండస్ట్రీలోకి కొత్తగా అడుగులేస్తుంది. ఈ క్రమంలో తనేంటో నిరూపించుకోవడానికి ఆమె గట్టిగానే ప్రయత్నాలు చేసింది. కానీ, వినోద్ ఖన్నా అప్పటికే బాలీవుడ్‌లో పాపులర్ హీరోగా ఉన్నారు. వీరి కాంబినేషన్‌లో అలాంటి సీన్ రావడంతో అందరూ షాక్ అయ్యారు.'దయావన్' సినిమా గురించి ఆ రోజుల్లో చాలా కథనాలు వెలువడ్డాయి. అప్పట్లో వచ్చిన నివేదికల ప్రకారం.. రొమాంటిక్ సీన్ తీస్తున్న సమయంలో వినోద్ ఖన్నా పరిధి దాటిపోయాడట. స్క్రీప్ట్ ప్రకారం కాకుండా తనకు నచ్చినట్లు చేయడం ఏంటి అంటూ దర్శకుడు కూడా పలుమార్లు కట్ అని చెప్పాడట. అయినప్పటికీ మాధురితో రొమాంటిక్ సీన్ ఆపలేదట. ఆ సమయంలో ముద్దు పెడుతున్న క్రమంలో ఆమె పెదవిని కూడా ఖన్నా కొరికేశాడని దాంతో ఆమె చాలా ఇబ్బందులకు గురైందని చెప్పుకొచ్చారు. ఈ సీన్ తర్వాత మాధురి చాలా ఇబ్బంది పడిందట. విషయం తెలుసుకున్న వినోద్ ఖన్నా క్షమాపణలు కూడా చెప్పారట.సినిమా విడుదల తర్వాత అసలు రచ్చ మొదలైంది. ఆ సీన్‌ను తొలగించాలంటూ కోర్టు నుంచి నోటీసులు కూడా ఇచ్చారు. ఆ సీన్‌ను తెరపై చూసిన తర్వాత మాధురికి కూడా నచ్చలేదట. దీంతో దానిని తొలగించాలని ఆమె కూడా కోరారట. కానీ, దర్శకుడు ఫిరోజ్ ఖాన్ మాత్రం అందుకు ఒప్పుకోలేదు. అందుకు గాను డైరెక్టర్, హీరో కలిసి రూ.1 కోటి అదనంగా చెల్లించారు. ఆ సీన్ తర్వాత వచ్చే సాంగ్‌కు ఇప్పటికీ చాలామంది ఫ్యాన్స్ ఉన్నారు. డింపుల్ కపాడియాతో కూడా మరో సినిమాలో వినోద్ ఖన్నా ఇలాంటి పనే చేశాడని చాలామంది చెబుతుంటారు.

**ఓషో ఆశ్రమంలో నిరాడంబర జీవితం**

పేరు, డబ్బు, ప్రేమించి, పెళ్లి చేసుకున్న గీతాంజలి, ఇద్దరు కుమారులు (రాహుల్ ఖన్నా, అక్షయ్ ఖన్నా).. వినోద్ ఖన్నా జీవితం బ్రహ్మాండంగా ఉంది. అయితే జీవితం అంటే ఇదేనా? అనిపించిందాయనకు. అప్పటికే ఆధ్యాత్మిక గురువు 'ఓషో' బోధనలకు ఆకర్షితుడయ్యారాయన. చివరికి 1982లో సినిమాలకు 'రిటైర్‌మెంట్' ప్రకటించి, అమెరికాలోని రజనీష్ పురంలో గల ఓషో ఆశ్రమానికి వెళ్లిపోయారాయన. అక్కడ నిరాడంబర జీవితం గడిపారు. టాయ్‌లెట్స్ శుభ్రం చేసేవారు. గిన్నెలు కడిగేవారు. తోటమాలిగా చేసేవారు. అయితే వినోద్ ఖన్నా ఇంటికి దూరం కావడం ఆయన భార్యా, పిల్లలకు ఇబ్బందిగా మారింది. అదే ఆయన్ను వాళ్లకు దూరం చేసింది. వినోద్, గీతాంజలి విడాకులు తీసుకున్నారు. ఓషో ఆశ్రమంలో నాలుగేళ్లు ఉండి, ఇండియాకి వచ్చేసరికి వినోద్ ఖన్నా ఒంటరిగా మిగిలిపోయారు. మళ్లీ 'ఇన్సాఫ్' (1987)తో సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టి, వరుసగా సినిమాలు చేశారు. మొదటి భార్య నుంచి విడిపోయిన ఐదేళ్లకు కవితను పెళ్లి చేసుకున్నారు. ఈ దంపతులకు ఒక కొడుకు (సాక్షి), కూతురు (శ్రద్ధ) ఉన్నారు. మూత్రాశయ క్యాన్సర్‌తో బాధపడుతూ 2017 ఏప్రిల్ 27న ఆయన మరణించారు.





Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332